నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
ఆదివారం | 11 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

సీసీఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో సీసీఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ శనివారం బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో బిగ్ డే ఈవెంట్స్ సాయి నిర్వహించగా, ఆర్గనైజర్స్ డిష్ రాజు, పుల్లబోన రవి, రవి, అలీలు వ్యవహరించారు. ఈ టోర్నమెంట్లో మొత్తం పది టీములు పాల్గొనగా, ఈసీసీఎల్ సీజనల్ 2 క్రికెట్ టోర్నమెంట్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆర్గనైజర్లు తెలిపారు. యువకులు ఉత్సాహంతో క్రికెట్ ఆటను ఆడారు. ఆదివారం చివరి రోజు గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తారని, ఈ కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరవుతున్నారని ఆర్గనైజర్స్ తెలిపారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాజా మైనుద్దీన్ వివాహ వేడుక విందు శుక్రవారం రాత్రి జరిగింది. ఈ వేడుకకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు అలీ, కృష్ణాపూర్ పిఏసిఎస్ చైర్మన్ కృష్ణ గౌడ్, పార్టీ మండల యువత అధ్యక్షులు సంతోష్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ప్రశాంత్ సాగర్, యువ నాయకులు పండరి, పార్టీ నాయకులు సర్దార్, తదితరులు పాల్గొన్నారు.



మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-రాయపోల్

బాలికలు మహిళలు రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. రాయపోల్ మండలం రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాలతో విద్యార్థులకు బాలికలు, మహిళలు రక్షణకు చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, తదితర అంశాల పై శనివారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు మహిళలు అపరిచిత వ్యక్తులను నమ్మవద్దన్నారు.మహిళలు, బాలికలు మౌనం వీడండి నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. షీటీమ్ యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధులు, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు వాటి పరిణామాలు, ఈవ్ టీజిం గ్ ,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాల గురించి వివరించడం జరిగింద న్నారు. సోషల్ మీడియా యొక్క పరిణా మాలు, సైబర్ సెక్యూరిటీ,మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల, పిల్లల రక్షణకు ఉన్న చట్టాల పట్ల అవగాహన కల్పించామన్నారు. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 ఏండ్ల లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి తెలియజేశామన్నారు. మహిళలు గృహహింస, వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే అంశాల గురించి మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు లక్ష్యం, అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల పట్ల వివరించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు వేధించిన, అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళ సపోర్ట్ సెంటర్,9494639498, మహిళ పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. షీటీమ్ యొక్క సేవల గురించి తెలిపిన పాఠశాల విద్యార్థిని అభినందించి చిరు కానుక అందించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , గజ్వేల్ షీటీమ్ సిబ్బంది ఏఎస్ఐ శ్రీరాములు,మహిళ కానిస్టేబుల్లు శ్యామల, లావణ్య, కానిస్టేబుల్లు మహేష్, రామచంద్రారెడ్డి.తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని అంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాధికారిగా జస్వంత్, మండల విద్యాధికారిగా ఇందు, ప్రధానోపాధ్యాయులుగా అభిలాష్, ఉపాధ్యాయులుగా సుజాత, స్వప్న వైష్ణవి, అనూష, ప్రవీణ్‌లు వ్యవహరించారు. అనంతరం సమావేశంలో స్వయంపాలనా దినోత్సవం సందర్భంగా తమ అనుభవాలను విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ సబెర్ అలీ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఇరుకు రోడ్డులో.. అధిక లోడ్ వాహనాలతో ఇబ్బందులు




నవతెలంగాణ-న్యాల్‌కల్

నిత్యం రద్దీగా ఉండే జహిరాబాద్-బీదర్ రోడ్డులోని గంగ్వార్ కూడలిలో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే ఇదే రోడ్డులో అధిక లోడ్ ఉన్న వాహనాలు కూడా ప్రయాణాలు చేస్తుండడంతో.. మిగతా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కాబట్టి అధిక లోడ్ వాహనాలను నియంత్రించాలని కోరుతున్నారు.



ఆదినారాయణ స్వామి జాతరకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-జిన్నారం




మండల పరిధిలోని కొడకంచి గ్రామంలో ఈనెల 12 నుంచి 22 వరకు నిర్వహించ తలపెట్టిన శ్రీదేవి భూదేవి సమేత ఆదినారాయణ స్వామి జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కొడకంచి ఆదినారాయణ స్వామి దేవాలయం ఫౌండర్ ట్రస్ట్ చైర్మెన్ అల్లాని రామాజీరావు దేశ్పాండే తెలిపారు. కంచి పుణ్యక్షేత్రం స్థాయి మహిమను సంతరించుకుందన్న భక్తకోటి భావనకు అనుగుణంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అంగరంగ వైభవంగా పూర్తి చేసినట్లు చెప్పారు. 12న తోలకి సేవతో ప్రారంభమై.. 22న జాతర బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ఉత్సవాలకు మంత్రి దామోదర్ రాక..

ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు నాయకులు రానున్నట్టు రామాజీరావు దేశ్ పాండే తెలిపారు. కొడకంచి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ శెట్టి శివరాజ్, ఉప సర్పంచ్ అభిలాష్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకుల సహాయ సహకారాలతో వైభవోపేతంగా నిర్వహించ తలపెట్టిన జాతర ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బడ్జెట్‌పై... ఆశ నిరాశ

- ఆరు గ్యారంటీలకు నిధులు
- నియోజకవర్గానికి ఏటా 1500 ఇందిరమ్మ ఇళ్లు
- కార్మిక సంక్షేమం, కనీస వేతనాల ప్రస్తావనేదీ..?
- మంజీర నదిపై ఎత్తిపోతల నిర్మాణం ప్రశ్నార్థకం
- సంక్షేమ రంగాలు, విద్యకు పెరగని నిధులు
- కాంగ్రెస్ తొలి బడ్జెట్‌పై విపక్షాల పెదవి విరుపు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తొలిసారిగా రాష్ట్ర శాసన సభలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శనివారం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. రాష్ట్ర బడ్జెట్‌ను క్షుణంగా పరిశీలిస్తే... ఆశ నిరాశల మధ్య కొట్టుమిట్లాడుతున్నట్లు ఉంది. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు ప్రత్యేకంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. ఇతర రంగాలకు కూడా కేటాయింపులు చూపారు. ఇదంతా పాజిటివ్ ఆంశం కాగా కొన్ని నిరాశపర్చే అంశాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా కార్మికుల సంక్షేమం, కనీస వేతనాల ప్రస్తావన లేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి కేటాయింపుల్లేపోవడంతో మంజీర నదిపై ఎత్తిపతల పథకాలు ప్రశ్నార్థకంగా మారాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల కేటాయింపులు కూడా నామ మాత్రంగానే ఉన్నాయి. విద్యా అభివృద్ధికి ఆశించిన నిధులి వ్వలేదు. వైద్య ఆరోగ్య రంగానికి యదాతథంగా కేటాయిం పులున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఇస్నాపూర్ వరకు మెట్రో విస్తరణ, పర్యాట కేంద్ర అభివృద్ధివంటి అంశాలపై విపక్షాలు పెదవి విరుస్తున్నాయి.

అనుకూలాంశాలు..

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తొలిసారిగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. రూ.275891 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఆరు గ్యారంటీల అమలు కోసం రూ.53,196 కోట్లు కేటాంయించారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలవుతోంది. చేయూత పథకం కింద వచ్చే నెల నుంచి రూ.4 వేల పింఛన్ ఇవ్వనున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 469575 మంది ఫించన్‌దారులున్నారు. వీరికి ప్రస్తుతం నెలకు రూ.102 కోట్లు ఫించన్ కోసం చెల్లిస్తున్నారు. రాబోయే కాలంలో ఉమ్మడి జిల్లాకు రూ.204 కోట్లు చెల్లించనున్నారు. గృహజ్యోతి పతకం కింద 200 యూనిట్లకు ఉచిత కరెంట్ సరఫరా పథకం కోసం రూ.2418 కోట్లు కేటాయించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షలాది మంది లబ్దిదారులను గుర్తిస్తున్నారు. అర్హులైన మహిళలకు రూ.500 గ్యాస్ సరఫరా చేయనున్నారు. వీటితో పాటు రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.15 వేలు ఇవ్వనున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పది లక్షల మంది వరకు రైతులున్నారు. అయితే వీరికి రూ.2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని ప్రకటించారు. కౌలు రైతులు విషయంలోనూ భరోసా ఇచ్చారు. ఇళ్లులేని పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే పథకం కోసం గృహ నిర్మాణ శాఖకు రూ.7740 కోట్లు కేటాయించారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ఇళ్లులేని పేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ప్రతి ఏటా నియోజ కవర్గానికి 1500 ఇళ్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటిం చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ ఏడాది 15 వేల ఇళ్లు మంజూరు కానున్నాయి. ఇతర కొన్ని సానుకూల అంశాలు కూడా బడ్జెట్ ప్రస్తావనలో ఉన్నాయి.

సాగునీటి ప్రాజెక్టులు ప్రశ్నార్థకమేనా..?

బడ్జెట్‌లో నీటి పారుదల శాఖకు రూ.28024 కోట్లు కేటాయించారు. ఇందులో వివిద సాగునీటి ప్రాజెక్టుల ఎన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇప్పటికే పూర్తయిన సాగు నీటి ప్రాజెక్టులు కాకుండా గత ప్రభుత్వం ప్రారంభించి వదిలేసిన ప్రాజెక్టులున్నాయి. ముఖ్యంగా సాగునీటి వనరుల్లేని నారాయణఖేడ్, జహీరాబాద్, అందోల్ నియోజకవర్గాలకు సాగునీరు అందించే సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకం గురించి ప్రస్తావనలేదు. గత ప్రభుత్వం ఈ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి నిధులు కేటాయించింది. ఈ ప్రభుత్వం లిఫ్టు పథకాల్ని రద్దు చేసి చెడ్యాంల పద్దతిలో నీటిని అందించాలని బావిస్తున్నందున ఆ రెండు ఎత్తిపోతల నిర్మాణం ప్రశ్నార్థకం కానుంది. వీటితో పాటు మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ కొన్ని చెచ్డ్యాంలు, కాల్వల పనులున్నాయి. మంజీర నదిపై మధ్యతరహా ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయాలని సంగారెడ్డి జిల్లా రైతాంగం కోరుతుంది.

సంక్షేమ రంగాలు అరకొరే..

బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలకు అరకొర నిధులే విధిల్చారు. గత బడ్జెట్‌లో దళిత బంధు కోసం రూ.17700 కోట్లు కేటాయించారు. ఎస్సీ ప్రత్యేక నిధు రూ.36750 కోట్లు కేటాయించారు. అట్టి నిధుల్ని అప్పటి ప్రభుత్వం ఖర్చు చేయలేదు. ఈ ప్రభుత్వంలోనైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణ సదుపాయం కోసం నిధుల్ని పెంచాలని సామాజిక సంఘాలు కోరుతున్నాయి. దళితులకు రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించి నిధులేమీ కేటాయించలేదు. అట్టి పథకాన్ని అమలు చేయాలని కేవీపీఎస్, ఇతర దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

మెట్రో ఊసేకాకేనా..!

రవాణా సదుపాయాన్ని మెరుగుపర్చేందుకు మెట్రో లైన్ విస్తరణ అనివార్యమైంది. మియాపూర్ నుంచి పటాన్‌చెరు మీదుగా ఇస్నాపూర్ వరకు మెట్రో లైన్ విస్తరించాలని ఈ ప్రాంత ప్రజలు అనేక రూపాల్లో పోరాటాలు చేశారు. ప్రజలు పోరాడినందున గత ప్రభుత్వం మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రోలైన్‌ను విస్తరిస్తామని ప్రకటించింది. ఇంతలోనే ఎన్నికలొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మెట్రో విస్తరణ చేస్తామని ఇటీవల ప్రకటించింది. అయితే ఇస్నాపూర్ వరకు కాకుండా ఏదో మార్పు చేయాలని చూశారు. ఈ బడ్జెట్‌లో స్పష్టత ఇచ్చి నిధులిస్తున్నట్లు ఎక్కడా చెప్పలేదు. మెట్రో విస్తరణ జరిగితే సంగారెడ్డి, మెదక్ జిల్లా ప్రజలకు ఎంతో రవాణా సదుపాయం కల్గుతుంది.


భరోసా ఇవ్వని బడ్జెట్



రాష్ట్ర ప్రభుత్వతం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంగారెడ్డి జిల్లా ప్రజలకు ఏలాంటి భరోసా ఇవ్వలేదు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రోలైన్‌ను విస్తరిస్తామని ప్రకటించారు. ఆ దిశగా సర్వే కోసం ప్రతిపాదనలు చేశారు. ఇంతలో ఎన్నికలు రాగానే గత ప్రభుత్వం వదిలేసింది. సంగారెడ్డి జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షగా ఉన్న మెట్రోలైన్ విస్తరణ గురించి ఈ ప్రభుత్వం బడ్జెట్‌లో ఏలాంటి ప్రకటన చేయలేదు. ఇస్నాపూర్ వరకు మెట్రో విస్తరణకు వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలి. అదే విధంగా మంజీర నదిపై మధ్యతరహా ఎత్తిపోతల పథకాల గురించి కూడా ప్రస్తావించలేదు. నీటి పారుదల శాఖకు నిధులు కేటాయించినప్పటికీ జిల్లాకు చెందిన బసవేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతల పథకాల గురించి చెప్పలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రెండు ఎత్తిపోతల పథకాల్ని నిర్మాణం చేసి ఆ ప్రాంత రైతాంగానికి సాగునీటి వనరులు కల్పించాలి. గత ప్రభుత్వం సింగూరు నుంచి సాగునీటిని అందించేందుకు సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేసింది. పనులకు సర్వే చేసి భూ సేకరణకు పూనుకుంది. జిల్లా రైతుల కోసం ఆ రెండు ఎత్తిపోతల్ని పూర్తి చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుంది.

-గొల్లపల్లి జయరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి


రైతులకు మొండి చెయ్యి



రాష్ట్ర బడ్జెట్‌లో రైతులకు మొండి చెయ్యి చూపారు. రైతుల్ని ఆదు కుంటామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాత్రం విస్మరిస్తుంది. బడ్జెట్‌లో కౌలు రైతులు, రైతులకు భరోసా గురించి నిధులేమీ ఇవ్వలేదు. రైతు భరోసా కింద ఇస్తామన్న రూఐ.15 వేలు ఇవ్వట్లేదు. ధాన్యా నికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పారు. బడ్జెట్‌లో ఆ మేరకు నిధుల కేటాయింపు చేయలేదు. గత ప్రభుత్వం ఏమీ చేయలేదని విమర్శలు చేయడం తప్ప ప్రజలకు ఇచ్చి న హా మీల్ని నెరవేర్చే దిశగా బడ్జెట్ కేటాయింపుల్లేవు. సంక్షే మ పథకాలకు అరకొర నిధులు ప్రతిపాదించారు. సాగు నీటి రంగానికి నిధులు పెంచి పెండింగ్ ప్రాజెక్టుల్ని పూర్తి చేయాలి.

-చింత ప్రభాకర్, సంగారెడ్డి ఎమ్మెల్యే

అభివృద్ధి, సంక్షేమం కోసం బడ్జెట్



రాష్ట్రంలో పేదల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడిన కాంగ్రెస్ ప్రభు త్వం ఆ దిశగా అడుగులు వేస్తుంది. అన్ని రంగాల ప్రజల అవసరాలు తీర్చే పద్దతి లో నిధులు కేటాయించారు. పారిశ్రా మిక, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చాం. ఎన్నికల్లో ఇచ్చి న హామీలన్నీ అమలు చేసేందుకు బడ్జెట్ దోహదం చే యనుంది. ఆరు గ్యారంటీల అమలుపై ప్రజల్లో ఎంతో నమ్మకం ఉంది. ఇప్పటికే రెండు పథకాలు అమలవుతున్నా యి. ఇచ్చిన మాట నిలుపుకునేందుకు వీలుగా బడ్జెట్ ప్రతి పాదనలు జరిగాయి. నారాయణఖేడ్, జహీరాబాద్ ప్రాంతాలకు సాగునీటిని అందించేందుకు ప్రాజెక్టులు నిర్మిస్తాం.

-పటోళ్ల సంజీవరెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే

గీతంలో విజయవంతమైన 'ప్రమాణ-2024'

- అలరించిన మూడ్రోజుల సాంకేతిక-సాంస్కృతికోత్సవం
- మిన్నంటిన కోలాహలం

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో ఈనెల 8 నుంచి 10వ వరకు 'ప్రమాణ-2024' పేరిట నిర్వహించిన మూడ్రోజుల సాంకేతిక- సాంస్కృతికోత్సవం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో వర్సిటీలోని విద్యార్థులు వివిధ రంగాల్లో తమ ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించి, ప్రేక్షకుల మన్ననలను చూరగొన్నారు. ప్రమాణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైనగ ఉపాసన కామినేని కొణదెల, గౌరవ అతిథిగా విచ్చేసిన విశాఖ ఇండస్ట్రీస్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి.వంశీకృష్ణ ఫెస్ట్‌ను లాంఛనంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. లింగ భేదం లేకుండా విశేషమైన విజయాల కోసం కృషి చేయాలని, అత్యుత్తమ పనితీరును కనబరచాలని ఉపాసన హితవు పలికారు. వ్యక్తుల అభిరుచులు, ఆసక్తులను బట్టి ఆయా రంగాలను ఎంచుకుని, అందులో రాణించాలని వంశీ సూచించారు. మూడ్రోజుల పాటు జరిగిన ఈ ఫెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను పరీక్షించే అనేక కార్యక్రమాలు జరిగాయి. ట్రెజర్ హంట్, డాన్స్ వర్క్ షాప్, ఆటో ఎక్స్ పో, బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ వంటి అనేక కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు. వీటికి అదనంగా, వర్క్షాప్లు, వివిధ పోటీలు, పాటలు, ర్యాంప్ వాక్, నృత్యాలు వంటి సాంకేతిక-సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి తోడ్పడ్డాయి. కళాకారుల ప్రతిభా ప్రదర్శన విభాగంలో, నేపథ్య గాయకులు రామ్ మిరియాల, సాహితీ చాగంటి సినీ పాటలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఎన్డీఈ డేటా ప్రాంతీయ అధినేత సంజీవ్ దేశ్ పాండే రెండోరోజు కార్యక్రమంలో పాల్గొని, పలు పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఇక చివరి రోజు ప్రాజెక్ట్ 91,





నినా సుర్తాతో కూడిన డీజే నెట్తో ఫెస్ట్ ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యార్థులందరినీ ఏకతా టిపైకి తీసుకొచ్చి సంగీత యాత్రను కొత్త కోణంలోకి తీసుకెళ్లింది. ఈ ఫెస్ట్ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలు, ఇతరత్రా కార్యక్రమాల్లో జంట నగరాలలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు కూడా పాల్గొని, తమ ప్రతిభా, నై పుణ్యాలను ప్రదర్శించారు. గీతం హైదరా బాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు పర్యవేక్షణ, మార్గదర్శనంలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, అధ్యాపక సలహాదారు ప్రొఫెసర్ పి.త్రినాథరావు, స్టూడెంట్ లైఫ్ అధికారి జియో సిరిల్ పొడిపర, పలువురు అధ్యాపకులు, కోర్ కమిటీ ఈ ఫెస్టును పర్యవేక్షించి, విజయవంతంగా పూర్తయ్యేలా కృషిచేశారు.

అనుమానాస్పద స్థితిలో తండ్రి, కొడుకు మృతి





నవతెలంగాణ-హత్నూర

మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల ఇటుక బట్టీలో పని చేస్తున్న ఓ వ్యక్తి, అతడి రెండున్నర ఏండ్ల కుమారుడు శనివారం అనుమానస్పదంగా మృతి చెందారు. హత్నూర ఎస్ఐ సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెంకు చెంది న మాన్‌సింగ్ ఇటుక బట్టీల వద్ద ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అమ లాల్ మోహాజీ(35), అన్ను మొహాజీ గత రెండు నెలల నుంచి పనిచేస్తూ.. ఇద్దరు కొడుకులతో కలిసి అక్కడే నివా సం ఉంటున్నారు. అయితే అమలాల్ మొహాజీ, రెండున్నర ఏండ్లు ఉన్న చిన్న కొడుకు అన్ను మొహాజీకి శుక్రవారం రాత్రి అధికంగా మోషన్స్ జరిగాయి. దాంతో వారిద్దరిని ఓనర్ మాన్‌సింగ్ తన కారులో సంగారెడ్డిలోని గవర్నమెంట్ హాస్పిటల్ తరలించగా.. అప్పటికే వారు మృతి చెందినట్టు డ్యూటీ డాక్టర్ నిర్ధారించారు. మృతుడి భార్య నర్మదా మోహాజీ కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం తర్వాత మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగిం చినట్టు ఎస్సై తెలిపారు.

17 స్థానాల్లో 'తెలంగాణ ప్రజాశక్తి' పోటీ



నవతెలంగాణ-మునిపల్లి

త్వరలో జరగబోయ్యే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా 17స్థానాల్లో తెలంగాణ ప్రజాశక్తి పార్టీ బరిలో నిలుస్తుందని ఆ పార్టీ అధ్యక్షులు దొడ్ల వెంకట్ అన్నారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా బస్వరాజ్ పాటిల్‌ను ప్రకటించినట్టు చెప్పారు. ప్రజలు నిజాయితీగా ఓటు వేస్తేనే సమాజంలో మార్పు వస్తుందన్నారు. మాములు మనిషి కూడా చట్టసభలకు వెళ్ళాలని.. అందుకు ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ వందల కోట్లు ఖర్చుచేసి గెలిచిన తర్వాత సమాజానికి చేసేది ఏమీ లేదని.. ప్రజలను మర్చిపోతారన్నారు. అలాంటి వారిని ప్రజలు తిరస్కరించాలన్నారు. ప్రజల కోసం తెలంగాణ ప్రజాశక్తి పార్టీ ఎల్లప్పుడూ పనిచేస్తుందని.. కాబట్టి తమ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పీవీకి భారతరత్న రావడం తెలంగాణకు గర్వ కారణం



నవతెలంగాణ-నార్సింగి

దివంగత భారత ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం తెలుగు వారికి గర్వ కారణమని బీఆర్ఎస్ పార్టీ నార్సింగి పట్టణ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు అన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు కు భారతరత్న రావడం రాష్ట్ర ప్రజలకు సంతోషించదగ్గ విష యమన్నారు. నరసింహారావు బహుభాషా కోవిదుడని, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడనీ, తెలంగాణ ప్రతిష్ఠను ఖండాంతరాలకు చాటినమహోన్నత వ్యక్తి అని కొనియాడారు.

రేపటి సమాజ నిర్దేశకులుగా ఎదగండి

- కాంగ్రెస్ నాయకులు కాటా శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-పటాన్‌చెరు

రేపటి తరాలకు పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే విద్య ఒక్కటే మార్గమని కాంగ్రెస్ నాయకులు కాట శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ అలీ ఫ్యాకల్టీ ఆఫ్ సివిల్ సర్వీసెస్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం రాత్రి అమీన్పూర్ మండలం బీరంగూడలో గల బాలాజీ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఐఐటి రామయ్య ఇష్టా విద్యాసంస్థల ఫేర్వెల్ పార్టీ సెలబ్రేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాటా శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ అలీ ఫ్యాకల్టీ ఆఫ్ సివిల్ సర్వీసెస్, ఎడ్యుకేషన్ సైకాలజిస్ట్ సీపీఎస్ శాస్త్రీయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇష్టా విద్యాసంస్థలు ఐఐటి ఫౌండేషన్ / నీట్ ఫౌండేషన్ లక్ష్యంగా, ఈసీఐఎల్ లో మొట్టమొదటి ఐఐటి అకాడమీని 2012 లో ఎమ్మెల్సీ, ఐఐటి చుక్కారామయ్య ప్రారంభించిన ఇష్టా విద్యాసంస్థ 30 మంది విద్యార్థులతో మొదలై అనతి కాలంలోనే 43 ప్రయివేట్ పాఠశాలలకు ఐఐటి/నీట్ ఫౌండేషన్ కోర్సులను అందించడం అభినందనీయమన్నారు. ఇష్టా విద్యా సంస్థల చైర్మెన్ కోట కార్తీక్ మాట్లాడుతూ.. ఇష్టా సివిల్ సర్వీసెస్ అకాడమీ, ఇష్టా జూనియర్ కాలేజ్, ఇష్టా డిగ్రీ కాలేజి, ఇష్టా బిజినెస్ స్కూల్‌లను ప్రారంభించి, మంచి విద్య బోధన అందిస్తూ ర్యాంకులతో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు చెప్పారు. కరోనా సమయంలో ఆన్లైన్ విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్తు ఇబ్బందులు లేకుండా చూడడంతోపాటు.. ఉపాధ్యాయ బృందాల కుటుంబాలకు సహకారం అందించిందన్నారు. అంతేకాకుండా 80కి పైగా బస్తీల్లో, గ్రామాల్లో ఆహారం, నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవతా దృక్పథంతో సేవలు అందించాయన్నారు. ఇష్టా విద్యాసంస్థలు నేడు ఆంధ్రప్రదేశ్ లో 4 బ్రాంచ్‌లు, తెలంగాణలో 7 బ్రాంచ్‌లతో మొత్తం 11 బ్రాంచ్ లతో కార్పొరేట్‌కి మించిన విద్యని అందిస్తూ ఎన్నో స్టేట్ ర్యాంకులు, ఐఐటీ, నీట్ ర్యాంకులు సాధించడం తమ ఇష్టా విద్యా సంస్థలకే చెల్లిందన్నారు. ఈ సందర్భంగా ఇష్టా విద్యా సంస్థల చైర్మన్ అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెట్స్ నాగరాజ్, జోసెఫ్, ప్రమోద్, అమరేందర్, రమేష్, దీప, విలియమ్స్, ప్రవీణ, ఇష్టా విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
ఆదివారం | 11 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

కార్పొరేటర్‌కు సన్మానం

నవతెలంగాణ-రామచంద్రాపురం



జీహెచ్‌ఎంసీ రామచంద్రాపురం కార్పొరేటర్‌గా పుష్పనగేష్ మూడేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా డివిజన్‌లోని వివిధ కాలనీలకు చెందిన నాయకులు కార్పొరేటర్‌ను సన్మానించి అభినందించారు. రామచంద్రారెడ్డి నగర్ కాలనీలోని కార్పొరేటర్ నివాసంలో శనివారం నిర్వహించిన అభినందన సభ కార్యక్రమంలో వివిధ కాలనీలకు చెందిన కార్యవర్గ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో చేరుకొని కేక్ కట్ చేయించి సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప మాట్లాడుతూ కార్పొరేటర్‌గా గెలిచి మూడేండ్లు పూర్తి అయిన సందర్భంగా తనను గౌరవించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాల సహాయ సహకారాలతో రామచంద్రాపురం డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు.

మాజీ సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



సిర్గాపూర్ మండలంలోని పలు గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లను మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన ఐదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు.. సర్పంచ్‌లకు పూర్తి సహకారం అందించినట్టు చెప్పారు. వారు కూడా నిరంతరం కృషి చేస్తూ గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేశారన్నారు. పదవి ఉన్నా లేకున్నా.. ఎల్లవేళలా ప్రజా సేవలో ఉండాలని.. అందరికీ తన సహకారం ఉంటుందన్నారు. అనంతరం పార్టీ సిర్గాపూర్ మండలాధ్యక్షులు సంజీవరావు పాటిల్, మండల సర్పంచులు మాజీ ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు సంజీవరావు పాటిల్, వైస్ ఎంపీపీ మాధవరావు పాటిల్, మండల కో ఆప్షన్ బషీర్, ఎంపీటీసీలు శాంతాబాయి, పుండ్లిక్, శివరాం, రమేష్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రేపు పటాన్‌చెరులో జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఐటీఐ పూర్తిచేసిన అభ్యర్థులకు రేపు(సోమవారం) పటాన్‌చెరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఉదయం 9:30 గంటలకు జాతీయ అప్రెంటిస్ షిప్ మేళ నిర్వహించనున్నట్లు పటాన్ చెరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ ఎన్.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఈ జాతీయ మెగా అప్రెంటిస్ షిప్ మేళాలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు www.apprenticeshipindia.gov.in వెబ్‌సైట్‌లో తమ పేరు నమోదు చేసుకుని అప్రెంటిస్ షిప్ మేళాకు హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు తమ రెజ్యూమ్/బయోడేటా ఫారం, అప్రెంటిస్ షిప్ రిజిస్ట్రేషన్ కాపీ, ఎస్ఎస్సి, ఐటీఐ మెమోలు, ఎన్ టి సి సర్టిఫికెట్స్, ఆధార్, పాన్ కార్డ్ జిరాక్స్ ప్రతులు, కుల ధ్రువీకరణ పత్రం, రెండు ఫోటోలతో అప్రెంటిస్ షిప్ మేళకు హాజరుకావాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని, సమాచారం కొరకు అప్రెంటిస్ షిప్ అడ్వైజర్‌ను ఫోన్ నెంబర్ 6304683374లో సంప్రదించాలన్నారు.



మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని ఫతేపూర్ గ్రామానికి చెందిన గుర్గుల అంజయ్య శుక్రవారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి శనివారం మృతుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మనో ధైర్యం నింపి.. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు రాంసింగ్, సర్పంచ్ సాయిగొండ, నాయకులు సాయిగొండ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



కేంబ్రిడ్జ్ పాఠశాలలో స్వయంపాలనా దినోత్సవం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్‌గా శ్రీచరని, ముఖ్యమంత్రిగా అబ్దుల్ రహీం, హెల్త్ మినిస్టర్‌గా సల్మాన్, విద్యాశాఖ మంత్రిగా అక్షయ్, కలెక్టర్‌గా నేహా, డిప్యూటీ కలెక్టర్‌గా అస్నా, డీఈఓ గా ఎల్లా గౌడ్, ఎంఈఓగా హన్సికలు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ కృష్ణ, జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ హెచ్ఎం నరేష్ కుమార్‌లు హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్, కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.



సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

గ్రామ సమస్యలు పరిష్కరించాలని, బోరించ పుణ్య స్నానాల ఆవరణలో మెట్లు, సీసీరోడ్లు వేయాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డికి ఎన్ఎస్ఐయూ డివిజన్ అధ్యక్షులు దిలీప్‌రెడ్డి విన్నవించారు. బోరించలో పుణ్య స్నానాల కార్యక్రమంలో భాగంగా హాజరైప చంద్రశేఖర్ రెడ్డితో గ్రామ సమస్యల గురించి దిలీప్‌రెడ్డి చర్చించారు.



కృష్ణవేణి పాఠశాలలో గ్రాంట్ పేరెంట్స్ డే

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో గ్రాంట్ పేరెంట్స్ డే కార్యక్రమాన్ని శనివారంఘనంగా నిర్వహించారు. విద్యార్థుల కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరై.. ఆటాపాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. ప్రణితి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వివిధ పార్టీల నుంచి బీజేపీలోకి చేరికలు

నవతెలంగాణ-సంగారెడ్డి

అందోల్ నియోజకవర్గంలోని వట్‌పల్లి మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారికి కండువా కప్పి గోదావరి అంజిరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంత రావు కులకర్ణి, అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్, ప్రభాకర్ గౌడ్ ,జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ కే.రాజు గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ పాల్గొన్నారు. చేరిన వారిలో రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్ అభిలాష్ రెడ్డి, బోయస్ రాజు, ఇంద్రసేనారెడ్డి తదితరులు ఉన్నారు.

బడ్జెట్‌పై పలువురి అభిప్రాయాలు..

అంకెల గారడి బడ్జెట్..

నవతెలంగాణ-జహీరాబాద్



ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఓట్‌ఆన్ బడ్జెట్‌లో అంకెల గారడీ మాత్రమే ఉన్నది. సబ్బండ వర్గాలకు న్యాయం చేసేలా బడ్జెట్ రూపకల్పన జరగలేదు. ఇచ్చిన హామీలకు, పెట్టిన బడ్జెట్‌కు పొంతనే లేదు.

- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు

రుణమాఫీకి నిధులు కేటాయించలేదు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



ఈ బడ్జెట్‌లో రైతు రుణమాఫీ గురించి ప్రస్తావనే లేదు. బసవేశ్వర ఎత్తిపోతల, నల్లవాగు ప్రాజెక్ట్ సాగునీరు ప్రాజెక్టు ఊసే లేదు. రూ.2,75,891 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ.. రైతు రుణ మాఫీ, బసవేశ్వర నల్లవాగు ప్రాజెక్టు లపై బడ్జెట్‌లో ఊసే లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల కు అన్యాయం చేశా రు. రైతు బంధు, పింఛన్లు రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరిగింది.

- భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

ఈ బడ్జెట్‌తో సంక్షేమ పథకాలు ఎలా సాధ్యం?

నవతెలంగాణ-జహీరాబాద్



బడ్జెట్ కేటాయింపు చూస్తుంటే అరచేయిలో వైకుంఠం చూపించినట్టు ఉన్నది. బడ్జెట్ కేటాయింపులకు గ్యారెంటీ పథకాలకు ఎలాంటి పొంతనలేదు. ఈ విషయాన్ని ప్రజలు గ్రహిస్తున్నారు. పేదల సంక్షేమాన్ని ఈ బడ్జెట్ విస్మరించింది.

- నరోత్తం, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్

విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

బడ్జెట్లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. గత ప్రభుత్వం బడ్జెట్‌లో ఐదు శాతం నిధులు కేటాయించలేదు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు శాతానికి పైగా కేటాయించింది.

- దిలీప్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ ఖేడ్ డివిజన్ అధ్యక్షులు

సమస్యల పరిష్కార బడ్జెట్..

నవతెలంగాణ-జహీరాబాద్



సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రూ.2,75,891 కోట్లతో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్‌లో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి నిధుల కేటాయింపు జరిగింది. సామాన్య ప్రజల సమస్యలన్ని పరిష్కారం అవుతాయి.

- మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్

ఖేడ్ సమగ్రాభివృద్ధికి నిధుల ప్రస్తావన శూన్యం..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ ప్రాంత సమగ్రాభివృద్ధికి బడ్జెట్‌లో నిధుల ప్రస్తావనలే లేదు. బసవేశ్వర ఎత్తిపోతల సాగునీరు ప్రాజెక్టు ఊసే లేదు. రూ.2,75,891 కోట్ల బడ్జెట్ తీసుకు వచ్చినా.. ఖేడ్ ప్రాంతానికి మాత్రం మొండిచేయి చూపిం చారు. ఖేడ్‌కు సంబంధించి బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు, పరిశ్రమలు, మినీ యూనివర్సిటీ ఏర్పాటు, అన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యులతో హాస్పిటల్‌ను అప్‌గ్రేడ్ చేసే విధంగాచర్యలు తీసుకోవాలి.

-మానిక్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

మైనార్టీలను విస్మరించారు..

నవతెలంగాణ-జహీరాబాద్



రాష్ట్ర బడ్జెట్ సబ్బండ వర్గాలను విస్మరించే విధం గా ఉన్నది. మైనారిటీల సంక్షేమా నికి కేటాయించిన నిధులు ఏ కోశాన సరిపో వు.సంక్షేమానికి కూడా నిధుల కేటాయింపులో కోత విధించారు.

తస్వీర్, టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్

జర్నలిస్టుల సంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వం..

నవతెలంగాణ-జహీరాబాద్



రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్లో అనుకున్న స్థాయిలో నిధులు కేటాయించకపోవడం బాధాకరం. జర్నలిస్టుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది.

- జే.శ్రీనివాస్ శాస్త్రి, టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ కార్యదర్శి

ఆరు గ్యారంటీల కోసం రూ.53,196 కోట్లు..



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రాష్ట్ర బడ్జెట్ వాస్తవికంగా ఉన్నది. విద్యా, వైద్య రంగాలకు, నిరుద్యోగులకు, పేదలకు, కూలీలకు, రైతులకు, ఐటి పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. 1200 ఉద్యోగాలు ఖాళీలు ఉంటే పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేయలేదు. కానీ ప్రస్తుత బడ్జెట్‌లో ఇప్పుడు యూనివర్సిటీలకు బడ్జెట్ కేటాయించాం. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశాం. ఐటీ ఇంప్రూవ్మెంట్ ఆర్టిఫిషియల్ పరిశ్రమలకు ప్రార్ధన తెచ్చే విధంగా బడ్జెట్ ఉంది. గత ప్రభుత్వం టీచర్స్ పోస్టులను భర్తీ చేయలేదు, కానీ త్వరలోనే డీఎస్సీ వేస్తాం. 24 గంటల విద్యుత్‌కు బడ్జెట్ కూడా ప్రాధాన్యత ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీల కోసం రూ.53,196 కోట్లను బడ్జెట్‌లో కేటాయించింది. - పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎమ్మెల్యే

వికలాంగుల సంక్షేమానికి నిధుల ప్రస్తావన ఎక్కడ?



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం రోజున అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ అకౌంట్‌లో వికలాంగుల సంక్షేమానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదని, నిధులు కేటాయిం చకుండా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేసింది. రూ.2,75,891 కోట్ల బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లుగా ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. అయితే 2016 వికలాం గుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం బడ్జెట్‌లో 5 శాతం నిధులు కేటాయించాలి. అంటే ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 5శాతం ప్రకారం రూ.13,794.55 కోట్లు కేటాయించాలి. కానీ ఆ దిశగా బడ్జెట్ కేటాయింపు జరగలేదు. ఆసరా పెన్షన్స్‌కు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదు. డిసెంబర్ నుంచే పెంచిన ఆసరా పెన్షన్స్ పంపిణీ చేస్తామని చెప్పినప్పటికీ.. బడ్జెట్‌లో ఎందుకు నిధులు కేటాయించలేదు. రాష్ట్రంలో 40 లక్షల మంది ఉన్న వికలాంగుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ప్రజాపాలనలో 24 లక్షల దరఖాస్తులు ఆసరా పెన్షన్స్ కోసం వచ్చినట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ నిధులు కేటాయించకుండా కొత్త పెన్షన్స్ ఎలా మంజూరు చేస్తారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం చెప్పిన విధంగా పెన్షన్స్ పెంచేందుకు నిధులు ఎందుకు కేటాయి ంచలేదు. అంగన్వాడీ సెంటర్స్ ద్వారా పౌష్టిక ఆహారం అందిస్తామని చెప్పిన ప్రభుత్వం.. బడ్జెట్లో ఎందుకు నిధులు కేటాయించలేదు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. - ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి అడివయ్య

విద్యారంగానికి తీవ్ర అన్యాయం...

నవతెలంగాణ-సంగారెడ్డి



ఓట్ ఆన్ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.8శాతం మాత్రమే నిధులు కేటాయించి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది. ఈ బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.21,389 కోట్లను కేటాయించింది. గత బడ్జెట్‌తో పోల్చినప్పుడు కేవలం రూ.2,296 కోట్లు మాత్రమే అధికంగా కేటాయి ంచారని.. మొత్తం బడ్జెట్‌తో పోల్చినప్పుడు పెరిగింది చాలా తక్కువ అన్నారు. గత విద్యారంగ బడ్జెట్‌తో పోల్చినప్పుడు కేవలం 1.31శాతం మాత్రమే పెంచారు. మేనిఫెస్టోలో ప్రతీ మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠ శాలలు ఏర్పాటు చేస్తామని చెప్పి.. కేవలం రూ.500 కోట్లు మాత్రమే కేటాయించారు. ఉస్మానియా కు రూ.1000కోట్లు, మహిళ యూనివర్శిటీ అభివృద్ధి కోసం నిధులు నిర్వహణ, బాసర ఐఐఐటి అభివృద్ధి, ఖమ్మం, ఆదిలా బాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చి.. యూనివర్శిటీల అభివృద్ధికి రూ.500కోట్లు మాత్రమే కేటాయించారు. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీ యుహెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూని వర్శిటీ, అగ్రికల్చర్ యూనివర్శిటీ, వెటర్నరీ, హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ రూ.7200 కోట్లకు సంబంధించి.. నిధుల కేటాయింపు జరగలేదు. మొత్తంగా విద్యారంగానికి బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగింది. ఇప్పటికైనా నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలి.

- నల్లవల్లి రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

రైతు బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన రైతు చాకలి మొగులయ్య భార్య ఇటీవల మృతి చెందింది. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబీమా పథకం కింద వారికి రూ.5 లక్షలు మంజూరు కాగా.. సంబంధిత రైతుబీమా చెక్కును నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి శనివారం తన స్వగ్రామమైన ఖానాపూర్(కె)లో మృతురాలి భర్త మొగులయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుటుంబానికి పెద్దదిక్కు, కుటుంబ పోషకుడు అయిన రైతు బాగుండాలని భావించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబీమా పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే.. 24 గంటల్లోనే ఐదు లక్షల రూపాయల సాయాన్ని వారి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. ఈ



కార్యక్రమంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాంసింగ్, జిల్లా జెడ్పి కోఆప్షన్ సభ్యులు అలీ, ఎంపీటీసీలు అంజయ్య సాగర్, భూపాల్, సర్పంచ్ కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ మాణిక్ ప్రభు, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ప్రశాంత్ సాగర్, నాయకులు మోహన్ సాగర్, నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి ,రాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనకు ఆకర్షితులై పార్టీలోకి చేరికలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు, సీఎం రేవంత్‌రెడ్డి వీరవిధేయతకు ప్రజలు, ఇతర పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ఆకర్షితులవుతున్నారని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్‌రావు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు అనిల్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ చెపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు తమవంతు కృషిచేయడానికి పార్టీలో చేరిన నాయకులకు అభినందనలు తెలిపారు. కేవలం ప్రజాభివృద్ధి కోసం పాటుపడే నాయకులకు మాత్రమే తప్ప, స్వప్రయోజనాల కొరకు పరితపించే వారికి కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదన్నారు. గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను బంగాళాఖాతంలో కలిపే బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వారి మంత్రి వర్గం పార్టీ నాయకులుగా తామందరం తీసుకుని కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజల నెత్తిన పెట్టిన అప్పుల చిట్టా విప్పి, చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల్ ఉపాధ్యక్షులు కలాల్ రాజు గౌడ్, మాదారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం యాదవ్, ఉపాధ్యక్షులు కిషోర్ సింగ్, వార్డ్ సభ్యులు కుమ్మరి కుమార్, బజరంగ్ సింగ్, లక్ష్మణ్ సింగ్, వీరేష్, రాజు, లక్ష్మణ్ యాదవ్, రాజు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాస నోటీసుల పంపిణీ

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం ఎంపీపీ అవిశ్వాస సమావేశానికి సంబంధించిన నోటీసులను పంపిణీ చేసినట్టు జిన్నారం ఎంపీడీవో ఏ.రాములు తెలిపారు. ఈనెల 26న రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్‌రెడ్డి సమక్షంలో ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం ఉంటుందన్నారు. ఈ సమాచారానికి సంబంధించిన నోటీసులను జిన్నారం మండల పరిధిలోని 8 మంది ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులకు పంపిణీ చేసినట్టు ఆయన చెప్పారు. ఎంపీపీ రవీందర్ గౌడ్ పై అవిశ్వాసానికి సంబంధించిన ఫిర్యాదులను బీఆర్ఎస్‌కు చెందిన ఎంపీటీసీలు వెంకటేశం గౌడ్, ఎలిమెల స్వాతి, శివానగర్ ఎంపీటీసీ బత్తుల సంతోష్, ఇటీవల కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన మాదారం ఎంపీటీసీ ఆకుల భార్గవ్, జిన్నారం ఎంపీపీ ఉపాధ్యక్షుడు, ఊట్ల ఎంపీటీసీ గంగు రమేష్ బృందం ఫిబ్రవరి 2న సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. కాగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించి వావిలాల ఎంపీటీసీగా గెలుపొంది ఎంపీపీ అధ్యక్షులుగా కొనసాగుతున్న దమ్మగౌని రవీందర్ గౌడ్, గడ్డపోతారం ఎంపీటీసీ జానాబాయి, బీఆర్ఎస్ నుంచి గెలుపొంది ఇటీవల కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచిన జిన్నారం ఎంపీటీసీ-1 కొరబోయిన లావణ్య, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ వర్గంగా కొనసాగుతున్నారు. మొత్తం 8 మంది ఎంపీటీసీల్లో ప్రస్తుతం బీఆర్ఎస్‌కి ఐదు మంది ఎంపీటీసీలు అనుకూలంగా కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు ఎంపీటీసీలు వెన్నుదన్నుగా ఉన్నప్పటికీ.. ఫిబ్రవరి 26 నాటికి ఎంపీపీ పై అవిశ్వాసం ఏమవుతుందనేది, ఎంపీపీ పీఠం కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందా ? టిఆర్ఎస్ చేజిక్కించుకుంటుందా? అనే వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడంతో పాటు.. ఆ రోజును సెలవు దినంగా ప్రకటిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంపై నారాయణఖేడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజీవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశార. అంతకుముందు డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతిని అధికారికంగా ప్రకటించడంతో.. గిరిజనుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, జీవుల నాయక్, పండరి రెడ్డి, రాజు, వినోద్ పాటిల్, అశోక్, కృష్ణ, రాజు నాయక్,తాహిర్ హలీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పదిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

నవతెలంగాణ-పుల్కల్

ప్రభుత్వ పాఠశాలలు పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. పుల్కల్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాల మరియు బస్వాపూర్ గ్రామ శివారులో ఉన్న ఆదర్శ పాఠశాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థుల పట్ల ఏ ఒక్క ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించకూడద న్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన ఉండాలని సూచించారు. వారికి మెరుగైన భోజనం, ఇతర సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని రకాల కనీస మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఏ ఒక్క ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వహించినా చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంజయ్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి హబ్సిబా, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ ఇందిరా, పీఆర్‌సీలు మల్లేశం, ప్రభాకర్, ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.



దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి









నవతెలంగాణ-జోగిపేట, పుల్కల్, మునిపల్లి

బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పొరేట్, మతతత్వ, కార్మిక వ్యతిరేక విధానాలపై ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.యాదవ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం జోగిపేటలోని సీఐటీయూ కార్యాలయంలో, పుల్కల్ మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామంలో సమ్మె, గ్రామీణ బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సాయిలు విడుదల చేశారు. మునిపల్లి మండలంలోని బుదే రాలో అన్ని దుకాణాల్లో, పోల్కంపల్లి, మునిపల్లి, హైద్ల పూర్, గ్రామాల్లో యాదవ్‌రెడ్డి ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా సందర్భాల్లో వారు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల కోసం మాత్రమే పనిచేస్తూ.. పేదలు, కార్మికులు రైతులు, అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. బీజేపీ అధికారంలో ఉన్న ఈ పదేండ్ల కాలంలో కార్మికులకు, రైతులకు చేసిందేమీ లేదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, ధరల తగ్గింపు, విదేశాల్లో దాచిపెట్టిన డబ్బును తెచ్చి పేద ప్రజల అకౌంట్లో 15 లక్షలు జమ చేస్తామని మాయమాటలు చెప్పిందన్నారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేసిందని మండిపడ్డారు. ప్రజా, కార్మిక వ్యతిరేకి మోడీకి గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలపై దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మో ర్చా, రైతు సంఘాల ఆధ్వర్యంలో 16న జరిగే దేశ వ్యాప్త నిర సన కార్యక్రమాల్లో అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమాల్లో జోగిపేటలో సీఐటీ యూ జిల్లా సహాయ కార్యదర్శి విద్యాసాగర్, నాయకులు మల్లేశం శ్రీశైలం, అన్వర్, హరి, మహేష్, సంతోష్, పుల్కల్‌లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి.విద్యాసాగర్, సీఐటీయూ పుల్కల్ మండల కన్వీనర్ కృష్ణ, లక్ష్మారెడ్డి, వెంకటేష్, మునిపల్లిలో సీపీఐ నాయకులు నరేందర్‌రెడ్డి, గంగాధర్, రైతు సంఘం నాయకులు లక్ష్మణ్, జగన్, కుమార్, మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండలం ఖాజిపల్లిలో టీఐడీసీ పరిశ్రమ కార్మిక వర్గాలు సీఐటీయ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్పొరేట్ శక్తులకు వెన్నుదన్నుగా నిలుస్తూ.. కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ అన్ని కార్మిక సంఘాలు చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెలో ప్రతీఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధులు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

పీవీకి భారతరత్న పట్ల హర్షం..

నవతెలంగాణ-జోగిపేట

మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుతో స్థానిక క్లాక్ టవర్ వద్ద పీవీ నరసింహారావు చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం పీవీ నరసింహారావు సేవలను గుర్తించి భారతరత్న ఇవ్వడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ప్రభాకర్ గౌడ్, జగన్నాథం, ప్రభాత్, సుమన్, నాయకులు శివశంకర్, శివచ్చందర్, ఆంజనేయులు, రాములు తదితరులు పాల్గొన్నారు.



3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

ఆదివారం | 11 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

ఏడుపాయల అభివృద్ధికి చొరవ చూపాలి

- సీఎం రేవంత్ రెడ్డిని కోరిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్



నవతెలంగాణ-మెదక్

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మెదక్ జిల్లాలోని ఏడుపాయల వన దుర్గభవాని దేవస్థానాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దడమే కాకుండా తెలంగాణకే తలమానికంగా అభివృద్ధికి తోడ్పడాలని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శనివారం అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్‌ను తెలంగాణలో నెంబర్ 1 జిల్లాగా తీర్చిదిద్దడమే ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఏడుపాయల వన దుర్గమాతను దర్శించుకునేందుకు తెలంగాణతో పాటు చుట్టు ప్రక్కల ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలివస్తుంటారని, వారికి తాత్కాలికంగా మౌలిక వసతులు కాకుండా శాశ్వతంగా వసతులు కల్పించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించినట్లు పేర్కొన్నారు.

అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా బడ్జెట్

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



నవ తెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. శనివారం ఆయన 'నవ తెలంగాణ'తో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విషయమై మాట్లాడారు. ఈ బడ్జెట్‌తో అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపరుస్తూ ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు .

16న సమ్మెను జయప్రదం చేయాలి

సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు



నవతెలంగాణ-నర్సాపూర్

బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పెట్టుబడిదారులకు జాతీయ సంపదను అప్పగిస్తుందని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. శనివారం నర్సాపూర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో నిరుద్యోగం పెరుగుతుంటే, పెట్టుబడిదారుల సంపద మాత్రం గతం కంటే అధికంగా ఎలా పెరుగుందని ప్రశ్నించారు. అనేక మంది కరోనా వచ్చి వెళ్లిన తర్వాత ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురకొంటున్నారని గుర్తుచేశారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలేమో కానీ ఉన్న ఉద్యోగాలను తొలగించిన ఘనత మోడీకే చెందుతుందన్నారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ లేబర్ కోడ్‌లు తేవడం సిగ్గుచేట్టన్నారు. దేశానికి వెన్నుముక రైతులంటూనే రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి వారి ఉద్యమాన్ని అణిచివేసి అనేకమంది రైతులను పొట్టన పెట్టుకుందని మండిపడారు. కేంద్రం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యులు బతకడమే భారమైందన్నారు. 16న జరిగే గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు షఖుర్, స్వామి ఉన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ

- ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి
- వాల్ పోస్టర్ విడుదల చేసిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.బస్వరాజు



నవతెలంగాణ-మెదక్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.బస్వరాజు అన్నారు. శనివారం మెదక్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సమ్మె వాల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా బస్వరాజు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయినా కార్మికులు, రైతులు, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. అచ్ఛేదిన్ ఆయాగా, మేకిన్ ఇండియా అంటూ మోసపూరిత నినాదాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం నేటికీ ఏం చేయలేకపోయారన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు, పేద కుటుంబానికి రూ. 15 లక్షలను అకౌంట్‌లో జమ చేస్తామని, ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చి పదేళ్లు గడిచినా అతీగతీ లేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల మీద దాడి చేసి నాలుగు లేబర్ కోడ్ తెచ్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేసిందని విమర్శించారు. రైతాంగానికి ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం రైతులను మోసం చేసి నల్ల చట్టాలు తెస్తే చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరం పాటు పోరాటం చేసి మోడీ మెడలు వంచిన చరిత్ర రైతాంగానికి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలో పేదలను ఆదుకోవడం కోసం యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి చట్టాన్ని తెస్తే.. మోడీ ప్రభుత్వం చట్టాన్ని నిర్వర్యం చేస్తూ కూలీలకు ఉపాధి లేకుండా నిధులు తగ్గించి వ్యవసాయ కూలీల పొట్టకొడుతుందన్నారు. ధరలు విపరీతంగా పెంచి మధ్యతరగతి ఉద్యోగులను ప్రజలను నడ్డి విడిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన రోజులు దగ్గరలో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, రైతు సంఘాలు ఐక్యంగా ఉద్యమించి మోడీకి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రాంతం కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొంటున్నారని గ్రామీణ ప్రాంతాల్లో రైతులు కూలీలు, గ్రామీణ బంద్ నిర్వహించి ఎక్కడికక్కడ దిగ్బంధం చేసి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం, నాయకులు సత్యం నరేందర్ పాల్గొన్నారు.

పరీక్షల పట్ల భయం వీడాలి

- ఉన్నత చదువులపై ప్రేరణా కల్పించాలి
- ప్రభుత్వ విద్యాలయాలలో ఉన్నతమైన సౌకర్యాలు
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్

విద్యార్థులు భవిష్యత్‌పై మంచి ప్రేరణ కల్గి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా విద్యార్థులకు సూచించారు. శనివారం మెదక్ పట్టణంలోని టిఎన్జీఓ భవన్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 22 హాస్టళ్లనుంచి 10వ తరగతికి చెందిన 222 మంది బీసీ హాస్టల్ విద్యార్థులకు ప్రేరణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జ్యోతి బాపూలే చిత్రపటాలకు కలెక్టర్ పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతర కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాలలో మెదక్ జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలన్నారు. 10వ తరగతిలో విద్యార్థులు మంచి జీవితం కోసం ప్రేరణా కల్గి ఉండాలన్నారు. పరీక్షలు అంటే భయం వీడాలన్నారు. ఇష్టంతో చదవాలన్నారు. ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. ఉన్నత చదువుల కోసం ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రేరణా కల్పించాలన్నారు. ప్రభుత్వ విద్యాలయాలలో ఉన్నతమైన సౌకర్యాలు ఉన్నాయని, అనుభవమైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు, స్నాక్స్ ఆల్ ఇన్ వన్ లాంటి స్టడీ మెటీరియల్స్‌ను, విద్యార్థులకు క్రమం తప్పకుండా అందిస్తున్నామన్నారు. హాస్టల్‌లో ఉండే విద్యార్థుల కోసం, ప్రత్యేక స్టడీ హావర్స్, ప్రత్యేక టుటర్స్‌ను నియమించి అనుభవం గల నిపుణులతో ప్రేరణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. జీవితంలో మంచి భవిష్యత్‌కు పదవ తరగతి కీలకమన్నారు. పదవ తరగతిలో ఉన్న సబ్జెక్ట్‌లను నిర్లక్ష్యం చేయొద్దని, పదవ తరగతి సబ్జెక్ట్‌లు కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ఉండే సివిల్స్, గ్రూప్ 1,2,3 లాంటి పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. పరీక్షలు కొన్ని రోజులే సమయం ఉన్నందున సమయాన్ని వృదా చేయొద్దని తెలిపారు. టీవీ, ఫోన్, సోషల్ మీడియాలో లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఎబిసిడి గ్రూప్ ల విద్యార్థులను విభజించాలమని, సి, డి గ్రూపు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలన్నారు. హాస్టల్‌లో విద్యార్థులను వార్డెన్లు ఉదయం నిద్ర లేపి చదివించాలని, పరీక్షల సమయంలో విద్యార్థులను క్రమశిక్షణగా ఉండేలా బాధ్యత తీసుకోవాలన్నారు. 10వ తరగతిలో శత శాతం పలితాలు లక్ష్యంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 22 బీసీ హాస్టల్‌లలో 222 మంది విద్యార్థులు ఈ ఏడాది పదవతరగతిలో పరీక్షలకు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులు అన్ని సబ్జెక్ట్‌లలో మంచి మార్కులు వచ్చేలా విషయ నిపుణులతో ప్రేరణా తరగతులు నిర్వహిస్తున్నామని, ఉదయం, సాయంత్రం స్నాక్ అందిస్తున్నామన్నారు. అంతకు ముందు వివిధ సబ్జెక్ట్ నిపుణులు విద్యార్థులకు ప్రేరణా తరగతులు బోధించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్‌లు, పెన్నులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజు గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్, టిఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు నరేందర్, జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్లు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా వైద్యాధికారి చందు నాయక్



నవతెలంగాణ-మెదక్

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి చందు నాయక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర సర్వాలేన్స్ మెడికల్ ఆఫీసర్ మురారి రాజేంద్రప్రసాద్ జిల్లాలోని వైద్యాధికారులు, సూపర్వైజర్లకు పల్స్ పోలియో కార్యక్రమం గురించి శిక్షణ ఇచ్చారు. మార్చి 3, 4, 5 తేదీలలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విజయనిర్మల, మాధురి, అనిలా, అరుణశ్రీ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-టేక్మాల్

పాపన్నపేట శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శనివారం టేక్మాల్ గాంధీ భవన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పాపన్న పేటలో గత రెండు సంవత్సరాలుగా నిరంతరం వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ రెండవ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నది. ఈ నెల 10వ తేదీన టేక్మాల్‌లోని గాంధీభవన్ వద్ద నిర్వహించిన వైద్య శిబిరానికి కంటి, ఆర్థోపెడిక్ (ఎముకల) వైద్యనిపునులు హాజరై ఉచితంగా పరీక్షించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సాయికిరణ్ , వెంకటేశ్వర హాస్పిటల్ యాజమాన్యం వెంకటేష్ గౌడ్, విట్టలేశ్వర్, రవీందర్, నవీన్, సుమన్, శంకర కంటి ఆసుపత్రి వైద్యులు ప్రశాంత్ రెడ్డి, మండల నాయకులు రమేష్, వీరప్ప, భాస్కర్, కిషోర్, రాజేశ్వర్, భాగయ్యలు పాల్గొన్నారు

దళిత మహిళపై విచక్షణ రహితంగా దాడి చేయడం సరికాదు

హెూలియో దాసరి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి



నవ తెలంగాణ-నర్సాపూర్

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలో దళిత మహిళపై దాడి చేయడాన్ని హెూలియో దాసరి హక్కుల పోరాట సమితి మాజీ రాష్ట్ర కార్యదర్శి శాఖమూరి యాదగిరి తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళిత మహిళను విచక్షణారహితంగా దాడి చేసి, మానవత్వం మరిచి బహిరంగంగా స్తంభానికి కట్టేయడం దారుణమన్నారు. సమాజంలో దళితులపైన నేటికి చిన్న చూపు ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళిత మహిళపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాఖమూరి జగన్, గుంటి రమేష్, శాఖమూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉదయ్‌రంజన్‌గౌడ్



నవతెలంగాణ-మనోహరాబాద్

విద్యార్థులు పదవ తరగతిలో ఒక ప్రణాళిక ప్రకారం చదివి ఉత్తమ ఫలితాలను సాధించి గ్రామానికి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని అసోసియేట్ ప్రొఫెసర్ నాయిని ఉదయ్ రంజన్‌గౌడ్ సూచించారు. మండలంలోని కూచారం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, ఎలా మంచి మార్కులను సాధించాలి అనే విషయమై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్ నాయిని ఉదయ్ రంజన్‌గౌడ్ మాట్లాడుతూ పాస్ కావడం పెద్ద విషయమేమి కాదని కష్టపడి ప్రణాళిక ప్రకారం చదువుకుని మంచిగా పరీక్షలు రాస్తే 10 జీపీఏ సాధించవచ్చని పేర్కొన్నారు. తాను కూడా ఏడవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాని ఇప్పుడు ఇంజనీరింగ్ విద్యార్థులకు బోధన చేస్తున్నాని తెలిపారు. ఈ నెల రోజులు కష్టపడి చదివితే పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి తమ బంగారు భవిష్యత్తుకు బంగారు బాటను వేసుకోవచ్చని సూచించారు. అలాగే పదవ తరగతిలో బాగా చదువుకుని 10 జీపీఏ సాధించిన ప్రతి విద్యార్థికి ప్రోత్సాహకంగా క్యాష్ బహుమతులను ఇవ్వనున్నట్టు నాయిని ఉదయ్ రంజన్‌గౌడ్ పేర్కొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునిత కూడా 10 జీపీఏ వచ్చిన విద్యార్థులకు క్యాష్ బహుమతులను ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో ఎస్సీల అభివృద్ధికి పెద్ద పీట



నవతెలంగాణ-నార్సింగి

కాంగ్రెస్ ప్రభుత్వం తొలి బడ్జెట్‌లోనే ఎస్సీల అభివృద్ధికి పెద్దపీట వేసిందని మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్దన్ సంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై గోవర్దన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు. బడ్జెట్ ప్రజా సంక్షేమ బడ్జెట్ అని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర తొలి బడ్జెట్ అని కొనియాడారు. ఎన్నికల వాగ్దానమైన ఆరు గ్యారంటీలకు రూ.53 వేల కోట్ల పైచిలుకు కేటాయించడం రేవంత్ రెడ్డి మాట మీద నిలబడే తత్వానికి నిదర్శనమన్నారు. ఎన్నడూ, ఎవ్వరు కేటాయించనంతగా ఎస్సీ, ఎస్టీ గురుకుల భవన నిర్మాణాల కోసం రూ.1259 కోట్లు కేటాయించారని, ఎస్సీ సంక్షేమం కోసం దాదాపు రూ.21,800 కోట్లు కేటాయించారన్నారు.

కర్నాల్ పల్లి ఎల్లమ్మ కళ్యాణం, నాగవెల్లి







నవతెలంగాణ-చేగుంట

మాఘ మాసం సందర్భంగా చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహెూత్సవం, నాగవెల్లి గత మూడు రోజుల కార్యక్రమాలు శనివారంతో ముగిసాయి. 24వ వార్షికోత్సవంలో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. అమ్మవారి దీవెనలు పొందారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు, గొల్ల కురుమల ఒగ్గు కథలు, ఒడి బియ్యం, పండితులతో వేదమంత్రాల మధ్యన అమ్మవారి మహెూత్సవాలు ఘనంగా నిర్వహించామని ఆలయ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ తెలిపారు.

ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

కర్నాల్ పల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మాఘ మాసం సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్థానిక కార్యకర్తలతో కలిసి దర్శించుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పాడి పంటలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరుకున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వం దేవాలయ అభివృద్ధికి ఎంతో సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్, ఆలయ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, గౌడ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు రాజ గౌడ్, బండారులాలు, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కొయ్యగుట్టపై కోర్కెలు తీర్చే మల్లన్న

- 200 ఏళ్ళ చరిత్ర కలిగిన ఆలయం
- నాలుగు తరాలుగా ప్రత్యేక పూజలు
- నేటి నుంచి ఆలయ జాతర ఉత్సవాలు





నవతెలంగాణ-మెదక్

కొయ్యగుట్టపై బండరాళ్ల మధ్య గుహలో సహజ సిద్ధంగా వెలిసిన శ్రీ మల్లిఖర్జున స్వామి భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తూ కొంగు బంగారంలా మారి నిత్య పూజలందుకుంటున్నారు. 200 ఏళ్ల క్రితం వెలిసిన ఈ ఆలయం కొమురవెల్లి మల్లన్న అంతటి ప్రాధాన్యతను సంతరించుకోవడం విశేషం. మెదక్ మండల పరిధిలోని మంబోజిపల్లి, మాచవరం గ్రామాల సరిహద్దులో కొలువుదీరిన మల్లిఖార్జున స్వామికి ఒకే వంశస్తులు నాలుగు తరాలుగా ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

ఆలయ చరిత్ర

200 ఏళ్ల క్రితం మెదక్ పట్టణానికి చెందిన మల్లయ్య అనే వ్యక్తికి స్వామి పూనడంతో మెదక్ శివారులోని గుట్టపైకి వెళ్ళి చూస్తే సహజసిద్ధంగా వెలసిన మల్లిఖార్జున స్వామి, నర్సింహస్వామి, నంది ఆకారాలు కనిపించాయని ప్రతీతి. అప్పటి నుంచి అక్కడ పూజలు చేయడం ప్రారంభించారు. ఆ తరువాత కాలక్రమేనా భక్తుల సౌకర్యార్థం గుట్ట కింద ఆలయాన్ని నిర్మించి అందులో పుట్ట మన్నుతో తయారు చేసిన మల్లిఖార్జున స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మాఘమ అమావాస్య తర్వాత వచ్చే మొదటి ఆదివారం నుంచి మూడు రోజుల పాటు మల్లన్నస్వామి జాతర ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. జాతరలో బోనాల ఊరేగింపు, బండ్ల ఊరేగింపు, అగ్నిగుండాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. మల్లన్న స్వామిని భక్తితో నమ్ముకున్న వారికి సంతానప్రాప్తి, కళ్యాణ యోగం సిద్ధించడంతో పాటు దుష్ట శక్తుల నుంచి విముక్తి కులుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. ఆ నమ్మకంతోనే ప్రతి అమావాస్య, పౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, యజ్ఞాలు, అన్నదాన కార్యక్రమాలతో ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ప్రతి ఆదివారం పాలు పట్టించుట, బోనాలు, ఒడి బియ్యం సమర్పణ, పంచరంగులతో ముగ్గులు వేసి ప్రత్యేక పూజలు చేస్తారు. గుట్ట మధ్యలో గల జమ్మిచెట్టుకు భక్తులు పూజలు నిర్వహిస్తుంటారు. దీంతో కొమురవెళ్లి మల్లన్న ఆలయానికి ఉన్న పాధాన్యతను ఈ ఆలయం సంతరించుకుందని భక్తులు నమ్ముతారు. గత నాలుగు తరాలుగా ఒకే వంశస్తులు ఆలయ నిర్వహణ బాధ్యతలు తీసుకొని పూజలు చేస్తున్నారు. ప్రస్తుతం పూజారి మల్లయ్య 40 ఏళ్లుగా సేవ చేస్తూ భక్తులు ఇచ్చిన కానుకలతో ఆలయాన్ని అభివద్ధి చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల ప్రతిష్ట, ఎల్లమ్మ ఆలయం, మునిపుట్ట, భూలక్ష్మిదేవి ఆలయం, శబరీమాత ఆశ్రమం, వీర హనుమాన్ మందిరం, మల్లిఖార్జున స్వామి ఆలయాలను ప్రతిష్ఠించారు. అన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేశారు.

నేటి నుంచి జాతర ఉత్సవాలు

శ్రీ మల్లిఖార్జున స్వామి జాతర ఉత్సవాలను ప్రతి ఏడాది అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుంటారు. మాఘ అమావాస్య తర్వాత వచ్చే ఆదివారం నుంచి మూడు రోజుల పాటు జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగానే ఈ నెల 11వ తేదీ నుంచి 13 వరకు జాతర ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 11న ఉదయం 5 గంటల నుంచి దిష్టి కుంభం, ఆలయ సంప్రోక్షన, అఖండజ్యోతి ప్రజ్వలన, బ్రహ్మకలశ స్థాపన, గణపతిపూజ, నవగ్రహపూజ, స్వామివారికి రుద్రాభిషేకము, సహస్రబిల్వార్చన, మధ్యాహ్నం మల్లిఖార్జునస్వామి కళ్యాణం, అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. సాయంత్రం 5 గంటల నుంచి బండ్లు తిరుగుతాయి. అదే రోజు రాత్రి ఒగ్గు కథ చెప్తారు. 12న ఉదయం 7 గంటల నుంచి మల్లన్నస్వామికి పంచామృతాలతో మహన్యాస పూర్వక రుద్రాభిషేకము, యజ్ఞాలు, తీర్థప్రసాద వితరణ చేస్తారు. సాయంత్రం 5 గంటల నుంచి అగ్ని గుండాలు, బోనాల ఊరేగింపు నిర్వహిస్తారు. రాత్రి ఒగ్గు కథ చెప్తారు. 13న ఏకదశ రుద్రాభిషేకము, హనుమాన్ యజ్ఞం, ఎల్లమ్మకు బోనాలను సమర్పిస్తారు. మంత్ర పుష్పం, శాంతి మంత్రాల ఉత్చరణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీపారాధన గురుగీతా పారాయణం మొదలుకొని విగ్రహారాధన, భజన కార్యక్రమాలతో ముగిస్తారు.

భక్తుల కోర్కెలు తీర్చే మల్లన్న

మల్లయ్య, ఆలయ వంశానుగ్రత పూజారి



విశ్వాసంతో నమ్మి కొలిచే భక్తుల కోర్కెలను తీరుస్తుండటంతో ఆలయానికి ఆదరణ పెరిగింది. కొమురవెళ్ళి మల్లన్న అంతటి ప్రాధాన్యతను ఈ ఆలయం సంతరించుకుంటుంది. నమ్మకంతో మొక్కుకున్న వారికి సంతానప్రాప్తి, కళ్యాణయోగం సిద్ధిస్తున్నాయి. ఆలయంలో ప్రతి అమావాస్య, పౌర్ణమికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తాము. ప్రతి ఆదివారాల్లో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. ఈ నెల 11 నుంచి మూడు రోజుల పాటు జరిగే జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశాము.

రేషన్ షాపుల తనిఖీ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మద్దూరు, రేబర్తి, వల్లంపట్ల, గాగిల్లాపూర్, నర్సాయపల్లి, గ్రామాల్లోని రేషన్ షాపులను పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ ఎండి జైనుల్ అబిదిన్ శనివారం రేషన్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి తనుజ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న రేషన్ షాపులను తనిఖీ చేసినట్లు తెలిపారు. సోషల్ ఆడిట్, బినామీ డీలర్లు ఉన్నారా లేదా అని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. అలాగే రేషన్ బియ్యం లబ్ధిదారులకు డీలర్లు సరిగా పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. రేషన్ పంపిణీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా లేదా అని ప్రజలను అడిగినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్లు ఎండి కరీం, నీల బాలకృష్ణ, ఎండి బాదల్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 27 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ



నవతెలంగాణ -నంగునూరు

జిల్లావ్యాప్తంగా అన్ని ఎరువుల దుకాణాలలో మొత్తం 27 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ పేర్కొన్నారు. శనివారం నంగునూరు మండలంలోని పాలమాకుల, రాజగోపాల్ పేట గ్రామాలలో పలు ఎరువుల దుకాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా దుకాణ యజమానులు తప్పకుండా ఈ పాస్ మిషన్‌లో ఎరువుల అమ్మకాలను, నిల్వలను రోజువారీగా అప్డేట్ చేయాలని సూచించారు. అలాగే పంట పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గీత, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్సుల మాట ఉట్టిదేనా..?

- లర్నింగ్ లైసెన్స్‌లకు ముగిసిన గడువు
- అయోమయంలో దుబ్బాక ప్రజలు

నవతెలంగాణ-దుబ్బాక

నియోజకవర్గ ప్రజలను ప్రమాదాల బారి నుంచి రక్షించడానికి, ఆకస్మాత్తుగా జరిగే ప్రమాదాల్లో మరణించిన వారికి ఇన్సూరెన్స్ వర్తింపజేసేలా డ్రైవింగ్ లైసెన్స్‌లను అందజేయాలన్న ఉద్దేశంతో దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు, మెదక్ ఎంపీగా ఉన్న సమయంలో ప్రస్తుత దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలు ఉచిత లైసెన్సులు అందజేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. అనుకున్నదే తడవుగా అప్పటి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు క్యాంపు కార్యాలయంలో, ప్రస్తుత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సొంత క్యాంపు కార్యాలయాల్లోనూ ప్రజల నుంచి వేలాది సంఖ్యలో దరఖాస్తులు స్వీకరించారు.



దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామందికి లర్నింగ్ లైసెన్స్‌లనూ ఇప్పించారు.

అర్హులైన లబ్ధిదారులకు తమ సొంత ఖర్చులతో డ్రైవింగ్ లైసెన్స్‌లను ఉచితంగా అందిస్తామని చెప్పి ప్రస్తుతం వాటి ఊసే ఎత్తడం లేదు. అయితే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని ప్రకటించిన వీరిరువురు ప్రస్తుతం ఆ హామీని విస్మరించారంటూ నియోజకవర్గ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ముగిసిన లర్నింగ్ లైసెన్స్ గడువు

ఎమ్మెల్యే ఎన్నికలయ్యే వరకు కొంతమందికి లర్నింగ్ లైసెన్స్‌లను అందించారు. అయితే లర్నింగ్ లైసెన్స్‌ల కాలపరిమితి 6 నెలలు మాత్రమే ఉంటుంది. ఇప్పటికే లర్నింగ్ లైసెన్సులను పొందిన వారి లైసెన్సు గడువు సైతం ముగిసిపోయింది. తమకు డ్రైవింగ్ లైసెన్స్ ఎప్పుడొస్తుందా అంటూ ఎదురుచూస్తున్న వారికి నిరాశే మిగిలింది. ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లను అందించాలని మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిలను దుబ్బాక నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి అరవింద్, ప్రశాంత్
- గత ప్రభుత్వ ఆనవాయితీ కొనసాగింపు
- ఫీజు రీయింబర్స్ మెంట్స్, మెస్ ఛార్జీలపై స్పష్టత కరువు
- యూనివర్శిటీలు అభివృద్ధికి నిధులు శూన్యం

నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి అరవింద్, ప్రశాంత్‌లు ఆరోపించారు. శనివారం వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.8 శాతం మాత్రమే కేటాయించిందని, విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. గత బడ్జెట్ తో పోల్చినప్పుడు కేవలం 2,296 కోట్లు విద్యారంగానికి పెరిగినట్లు ఉన్నా మొత్తం బడ్జెట్ పోల్చినప్పుడు పెరిగింది చాలా తక్కువన్నారు. గత విద్యారంగ బడ్జెట్‌తో పోల్చినప్పుడు కేవలం 1.31 శాతం మాత్రమే పెంచారన్నారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య యే మాత్రం అభివృద్ధి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పినా, కేటాయించింది రూ.500 కోట్లు మాత్రమేనన్నారు. రూ.500 కోట్లతో ఎలా వీటిని నిర్వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో యూనివర్శిటీలు దెబ్బతిన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు, ఖాళీల భర్తీ, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారన్నారు. ఉస్మానియాకు రూ.1000కోట్లు, మహిళ యూనివర్శిటీ అభివృద్ధి కోసం నిధులు నిర్వహణ, బాసర ఐఐఐటి అభివృద్ధి, అలాగే సిద్దిపేట జిల్లాలో గత ప్రభుత్వం మినీ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించినా కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శిటీల కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ యూనివర్శిటీలు అభివృద్ధి కోసం రూ.500కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శిటీలకు కనీసం నిర్వహణకు కూడా కేటాయించిన నిధులు సరిపోవని, ఒక్క ఉస్మానియా యూనిర్శిటీకే రూ.350 కోట్లకు పైగా నిర్వహణకు అవసరమన్నారు. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయు హెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూనివర్శిటీ, అగ్రికల్చర్ యూనివర్శిటీ, వెటర్నరీ, హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవన్నారు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం బాసర ఐఐఐటిలలాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్తావన లేదన్నారు. పాఠశాల విద్యారంగంలో ఖాళీలు భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌళిక సదుపాయాల కోసం ఈ నిధులు సరిపోవన్నారు. గురుకులాలు నిర్మాణం కోసం రూ.1546కోట్లు కూడా సరిపోవని, 800 పైగా గురుకూలాలకు స్వంత భవనాలు లేవన్నారు. ఉన్న గురుకులాల్లో కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవన్నారు. ఈ బడ్జెట్లో గత ఆరేళ్ళ నుంచి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ రూ.7200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, ఆ నిధులను కూడా కేటాయించలేదన్నారు. గురుకులాలు, కెజిబివిలు, సంక్షేమ వసతిగృహలకు గత సంవత్సరం నుంచి మెస్ ఛార్జీలు పెండింగ్ ఉన్నాయని, వాటి నిధులు గురించి కూడా ప్రస్తావన లేదన్నారు. అందుకే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15 శాతం నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.8 శాతం నిధులు మాత్రమే కేటాయించారన్నారు. నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల విద్యార్థులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

రెజ్లింగ్ జాతీయస్థాయి పోటీలకు తిగుల్ యువకుడు ఎంపిక



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన క్రీడాకారుడు పన్నీరు శివకుమార్ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీలో ప్రథమస్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ నెల 7, 8 తేదీలలో హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో అండర్ 20 రెజ్లింగ్ (కుస్తీ) పోటీలు నిర్వహించారు. పోటీలో యువకుడు శివకుమార్ సత్తా చాటి ప్రథమ స్థానంలో విజయం సాధించాడు. అలాగే గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ అశోక్ తెలిపారు. ఈ నెల 28 నుంచి మార్చి 5 వరకు మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య, తాజా మాజీ సర్పంచ్ భానుప్రకాష్ రావు, నాయకులు మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వివిధ యూత్ సభ్యులు శివకుమార్‌ను అభినందించారు.

అథ్లెటిక్స్‌లో జిల్లాకు రెండు బంగారు పతకాలు



నవతెలంగాణ-సిద్దిపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రుద్రంపూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లాకు రెండు బంగారు పతకాలు లభించాయి. అండర్ 8 బాలుర విభాగంలో గాడిచర్ల జితేష్ 300 మీటర్ల పరుగు పందెం, స్టాండింగ్ బ్రాడ్ జంప్‌లో రెండు విభాగాల్లో బంగారు పతకాలు సాధించారని జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కర్రోల్ల వెంకట స్వామి గౌడ్ తెలిపారు. జితేష్, శిక్షకులు కృష్ణ కుమార్‌లను సిద్దిపేట స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం,. డివైఎస్ఓ నాగేందర్, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి పన్యాల రామేశ్వర్ రెడ్డి, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు బండారుపల్లి శ్రీనివాసులు, ఏర్వ అశోక్, కడకంచి ఉప్పలయ్య, కామిరెడ్డి రవీందర్ రెడ్డి, నిషాంక్ గౌడ్, బయ్యారపు కనక రెడ్డి తదితరులు అభినందించారు.

11న రాష్ట్రస్థాయి సూర్య నమస్కారాల పోటీలు

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 6:30 గంటలకు రాష్ట్రస్థాయి సూర్య నమస్కారాల పోటీలు జరుగుతాయని యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, వ్యాస మహర్షి యోగా సొసైటీ ప్రతినిధులు తోట అశోక్, తోట సతీష్‌లు తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ భారతీయ యోగా సంస్కృతిని సమాజానికి దగ్గర చేయడం, ఆరోగ్య ప్రపంచం నిర్మించడం లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ సహకారంతో సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్, వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారి రాష్ట్రస్థాయి సూర్య నమస్కారముల పోటీలు జరుగుతాయని తెలిపారు. సిద్దిపేట బాలికల ఉన్నత పాఠశాల గ్రౌండ్లో నిర్వహించే పోటీలో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 300 మంది యోగ సాధకులు పాల్గొంటారని తెలిపారు. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా పోటీలు జరుగుతాయని తెలిపారు. మొదటి బహుమతి రూ 5 వేలు, రెండో బహుమతి రూ.3 వేలు, మూడో బహుమతి రూ 2వేలు నగదులతో పాటు జ్ఞాపికలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏడుగు రికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తారని తెలిపారు. అదేవిధంగా 51 సూర్య నమస్కారాలు చేసిన వారికి బ్రాంజ్ మెడల్ , 75 సూర్య నమస్కారాలు చేసిన వారికి సిల్వర్ మెడల్ , 108 సూర్య నమస్కారాలు చేసిన వారి కి గోల్డ్ మెడల్ ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవానికి పతంజలి యోగ పీఠం జాతీయ ప్రతినిధి స్వామి యజ్ఞ దేవ్, రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, తెలంగాణ రాష్ట్ర పూర్వ మంత్రి, శాసనసభ్యులు హరీశ్ రావు, శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, జిల్లా స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, వ్యాస మహర్షి యోగా సొసైటీ ప్రతినిధులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, చిప్ప ప్రభాకర్, గంగాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లతో రాజకీయం మానుకోండి

- బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ సూచన
- పరామర్శించడం మానవీయమని రత్నాకర్ రెడ్డి కితాబు

నవతెలంగాణ-బెజ్జంకి

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కాంగ్రెస్ పార్టీ కల్పించడతోనే ఆటోడ్రైవర్లు మృతి చెందుతున్నారనే సత్యదూరమైన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పార్టీ కార్యాలయం వద్ద సూచించారు. మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ బుర్ర కరుణాకర్ మృతి చెందడం బాధకరమేనని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. బాధిత ఆటోడ్రైవర్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించడం మానవీయమేనని స్వాగతించారు. గతంలో కరీంనగర్ జిల్లా కేంద్రం నుంచి ప్రయాణీకుల సౌకర్యార్థం మండల కేంద్రానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సుమారు 12 ఆర్టీసీ బస్సులు నడిపించినప్పుడు బస్సుల ను రద్దు చేయాలని ఆటోడ్రైవర్లు ధర్నాలు చేస్తే అప్పుడు బీఆర్ఎస్ నాయకులు ఎందుకు స్పందించలేదని రత్నాకర్ అసహనం వ్యక్తం చేశారు. ఆటోడ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభు త్వం వ్యతిరేకం కాదని వారిని రెచ్చగొట్టే దోరణి అవలం బించకుండా వారి జీవనానికి సలహాలు సూచనలు అందించాలని బీఆర్ఎస్ నాయకులకు రత్నాకర్ రెడ్డి సూచించారు.



పీవీకీ భారత రత్న కరీంనగర్‌కు దక్కిన కీర్తికిరీటం

- యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రావణ్ హర్షం
- యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో సంబురాలు



నవతెలంగాణ-బెజ్జంకి

మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత భారత రత్న పురస్కారం ప్రకటించడం కరీంనగర్ జిల్లాకు దక్కిన కీర్తికిరీటమని యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శానకొండ శ్రావణ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి సంబురాలు జరిపారు. కాంగ్రెస్ నాయకులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, బోనగిరి రాజేందర్, మంకాల ప్రవీన్, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, రొడ్డ మల్లేశం, డీవీ రావు, మధు సూదన్ రెడ్డి, చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య తదితరులు హాజరయ్యారు.

కేకేసీ తెలంగాణ హర్షం

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించడం హర్షణీయమని కేకేసీ తెలంగాణ సోషల్ మీడియా కో ఆర్డీనేటర్ మెట్ట నాగరాజు ఆనందం వ్యక్తం చేశారు. తొలి తెలుగు ప్రధాని పీవీ నరసింహ రావుకు భారత రత్న వరించడం తెలంగాణ రాష్ట్రానికి శుభ పరిణామమని నాగరాజు అన్నారు.

కార్యకర్తలకు అండగా పార్టీ

నవతెలంగాణ-కొండపాక

పార్టీలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మృతి చెందడంతో వారికి మంజూరైన బీమా చెక్కులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు కష్టాలు వచ్చినప్పుడు పార్టీ అండగా ఉంటుందన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముగ్గురు పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందారు. వారికి ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున ఇన్సూరెన్స్ చెక్కులు మంజూరయ్యాయి. రాంపల్లి గ్రామానికి చెందిన చిట్యాల రాములు, అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అన్వర్, రవీంద్ర నగర్‌కు చెందిన గొడుగు దేవవ్వకు ఇన్సూరెన్స్ చెక్కు మంజూరయింది. వారి కుటుంబ సభ్యులకు నాయకులు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు రాగల దుర్గయ్య, చింతల సాయిబాబా , మల్ల మారి రవీందర్, మల్లేశం, ఆరేపల్లి, మహదేవ్ గౌడ్, మర్పడగ ఎంపిటిసి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యత

- సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాలకు ప్రాధాన్యత కల్పించేలా, ప్రజల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో 2024-25 సంవత్సరం ఆర్థిక బడ్జెట్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఆరు గ్యారెంటీల కోసం రూ.53 వేల కోట్లను కేటాయించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సంక్షేమం కోసం గతంలో కంటే మెరుగుగా నిధులను కేటాయించి బలహీన వర్గాల సంక్షేమంకు పెద్దపీట వేసిందని, విద్యారంగానికి, వైద్య రంగానికి, వ్యవసాయ రంగానికి భారీగా నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖకు, విద్యుత్ సంస్థలకు, పురపాలక శాఖకు, నీటిపారుదల శాఖకు గత ప్రభుత్వాల కంటే ఎక్కువగా ప్రాధాన్యత కల్పించి రాష్ట్ర అభివృద్ధి వైపు ఆలోచించిందని, ఈ బడ్జెట్ పూర్తిగా ప్రజాసంక్షేమ బడ్జెట్ అని ఆయన అన్నారు.

నర్మెట కేజీబీవీలో వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నర్మెట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రత్యేక అధికారిణి కె.పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేకాధికారిణి పద్మ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ పరీక్షలకు చదివే విధానాన్ని, మెళుకువలను సూచించి మంచి స్థాయిలో ఉండాలని విద్యార్థులను ఆశీర్వదించారు. వీడ్కోలు సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

బడుగులకు అమోదయోగ్యమైన బడ్జెట్

- రాష్ట్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ శ్రేణుల హర్షం



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు అమోదయోగ్యమైన బడ్జెట్ ప్రవేశపెట్టిందని మండల కాంగ్రెస్ శ్రేణులు దోనే వెంకటేశ్వర్ రావు, మానాల రవి, మెట్ట నాగరాజు, తిప్పారపు సురేశ్‌లు హర్షం వ్యక్తం చేశారు. అప్పుల కూపంలో మునిగిపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టె బాధ్యతతో పాటు అటు రాష్ట్రాభివృద్ధికి ఇటు ఆరు గ్యారెంటీలను అమలు చేసేల ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కర్షక, కార్మిక, పారిశ్రామిక, బడుగులకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జె ట్ రుపోందించడం అభినందనీయమని కాంగ్రెస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.

బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పేద పీట



నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యయవసాయ రంగానికి, రైతు సంక్షేమానికి పేద పీట వేయడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ దామరకుంట గ్రామాధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, బడ్జెట్ ప్రజా సంక్షేమానికి పేద పీట వేయడం అభినందనీయమన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకాన్ని కౌలు రైతులకు కూడా ఇస్తామని ప్రకటించారన్నారు.

బొడ్రాయి పండుగ సందర్భంగా కుంకుమార్చన



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో తాజా మాజీ సర్పంచ్ కంఠరెడ్డి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బొడ్రాయి పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మూడో రోజు మలయా ళయ విష్ణునంద స్వామీజీ, విష్ణుమూర్తి శర్మల ఆధ్వర్యంలో భూలక్ష్మి, మహాలక్ష్మి అమ్మవార్లకు కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బొడ్రాయి, భూలక్ష్మి, మా లక్ష్మి విగ్రహాలకు గ్రామంలో జలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పానుగంటి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ ఎస్‌టిఓగా బాలరాజు



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా ట్రెజరీ అధికారి బాలరాజు గజ్వేల్ ఎస్టీఓగా వచ్చిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానిం చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వారిని కలిసి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆఫ్రీస్, అసీన్, లవ కుమార్, ఉపేందర్, నరేష్ రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

ఘనంగా లయన్స్ క్లబ్ రీజియన్ మీట్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో శనివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ రిజియర్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ, సెక్రటరీ సంజయ్ గుప్తా ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ 320 డీ రీజియన్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, లయన్ బాబురావు, లయన్ గంపా నాగేశ్వర్ రావులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవలు మరువలేనివన్నారు. లయన్ గుడాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలన్నారు. సేవకు ప్రతి రూపం లయన్స్ క్లబ్ అని కొనియాడారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-నంగునూరు

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ నాయకులు ఎం.డీ.ఇమ్రాన్ తెలిపారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటి శాసనసభ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర దిశ, దశ మార్చే విధంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించినందుకు ఇమ్రాన్ కృతజ్ఞతలు తెలిపారు. విద్య, వైద్య, ఆరోగ్య, నీటిపారుదల, వ్యవసాయం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అన్ని వర్గాల సంక్షేమమే ద్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని హర్షం వ్యక్తం చేశారు.

ప్రజా సంక్షేమ బడ్జెట్ పట్ల హర్షం

- సీఎం డిప్యూటీ సీఎం లకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మద్దూరు

ప్రజా సంక్షేమం కోసం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదటిసారి పెట్టిన బడ్జెట్ అందరికీ ఆమోద యోగ్యంగా ఉందని లద్నూర్ మాజీ సర్పంచ్ రామడుగు బాలరాజు హర్షం ప్రకటించారు. ప్రజా సంక్షేమ బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని, ఏనాడు ప్రజల కోసం బడ్జెట్‌ను ప్రవేశ పెట్టలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల సంక్షేమం, యువకుల కోసం, విద్య రైతుల కోసం బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు



నవతెలంగాణ-మద్దూరు

ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ హెచ్చరించారు. దూల్మిట్ట మండలంలోని బెక్కల్, బైరాన్ పల్లి, గ్రామాల మధ్యలో ఉన్న జనగల వాగులో నుంచి లద్నూర్ గ్రామానికి చెందిన జంగిటి చందు, అనే వ్యక్తి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మద్దూరు ఏఎస్ఐ విజయ్ కుమార్, శుక్రవారం సాయంత్రం పెట్రోలింగ్ చేస్తుండగా ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్ జంగిటి చందుపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

బాలింతలకు పౌష్టిక ఆహార పదార్థాల పంపిణీ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్: హుస్నాబాద్ పట్టణంలోని19వ వార్డు అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టిక ఆహార పదార్థాలను శనివారం కౌన్సిలర్ బొజ్జ హరిస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. కౌన్సిలర్ దొడ్డి శ్రీను, టీచర్ సునీత, ఆశ కార్యకర్త రజిత, అయా శంతవ్వ పాల్గొన్నారు.

మర్కుక్ నూతన ఎస్ఐగా మధుకర్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ నూతన ఎస్ఐగా చల్లా మధుకర్ రెడ్డి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. మర్కుక్ ఎస్ఐగా పని చేసిన శంకర్ బదిలీపై పెద్దశంకరంపేట వెళ్లారు. కరీంనగర్‌లోని సిసిఎస్‌లో పనిచేసిన మధుకర్ రెడ్డి బదిలీపై మర్కుక్ మండల ఎస్ఐగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా పనిచేస్తానని తెలిపారు.

ద్రోహం చేసే వారు పార్టీకి అవసరం లేదు...!

- నిరభ్యంతరంగా బయటికి వెళ్ళవచ్చు
- మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని, పార్టీకి పోరాటం కొత్తకాదని, ఆటుపోట్లను దాటి మళ్ళీ పుంజుకుంటామని, ద్రోహం చేసేవారు పార్టీకి అవసరం లేదని నిరభ్యంతరంగా బయటికి వెళ్ళవచ్చని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. శనివారం హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అక్కన్నపేట మండల స్థాయి ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. పార్టీ ఆదేశాల మేరకు అన్ని గ్రామ కమిటీలను పునరిద్ధరిస్తామన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్‌ను గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ, మండల అధ్యక్షుడు పెసర సాంబరాజు, మహిళా మండల అధ్యక్షురాలు వెల్డి శోభారాణి, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

వ్యభిచార గృహంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈ సంఘటన గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్‌లో శనివారం చోటు చేసుకుంది. టాస్క్ ఫోర్స్ పోలీసుల కథనం ప్రకారం గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్ ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు నమ్మదగిన సమాచారంతో ఇంటిపై దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో ఇంటి యజమానురాలు, ఒకవిటుడు, ఒక మహిళను పట్టుకున్నామన్నారు. గజ్వేల్ పట్టణం సంగాపూర్ రోడ్‌లో ఒక మహిళ హసీనా ఏరజియా, భర్త ఇస్మాయిల్, తన ఇంటిలో వేరే ఆడవారిని తీసుకొని వచ్చి వ్యభిచారం చేయిస్తున్నదని సమాచారం వచ్చిందన్నారు. నమ్మదగిన సమాచారంతో సిద్దిపేట పోలీస్ సిబ్బందితో వెళ్లి దాడి చేశామన్నారు. నిందితుడైన ములుగు మండలం తునికి గ్రాగ్రామస్థుడు ముట్ట గణేష్‌ను, ఒక మహిళను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ.500 నగదు, 16 కండోమ్స్, 2 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. వ్యభిచార గృహ నిర్వాహకురాలు, విటుడు, విటురాలను గజ్వేల్ పోలీసులకు అప్పగించగా, వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారన్నారు. జిల్లా, పట్టణ, గ్రామాలలో కానీ ఇతర ప్రదేశాలలో సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. జూదం, పేకాట, వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారమున్నా, ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసినా, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా, కలిగి ఉన్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

ఆత్మరక్షణ కోసం విద్యార్థులకు కరాటే ఎంతో అవసరం

- తొగుట సిఐ. ఎస్ కె. లతీఫ్





నవతెలంగాణ-తొగుట

నేటి విద్యార్థులకు కరాటే విద్య ఎంతో అవసరమని తొగుట సిఐ ఎస్ కె.లతీఫ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్థానిక స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బాలికలకు రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్షణ (కరాటే) విద్యలో భాగంగా కరాటే బెల్ట్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జపాని కరాటే షాట్ ఫుట్ ఫెడరేషన్ రాష్ట్ర కరాటే చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ప్రెసిడెంట్ సెన్సాయి ఎం ఎస్ పాషా విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ నిర్వహించి 40 మందికి ఆరెంజ్, 40 మందికి ఎల్లో బెల్ట్ ఫెడరేషన్ ధ్రువీకరణ పత్రాలు సిఐ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులకు కరాటే విద్య ఎంతో అవసరమన్నారు. కరాటే విద్య ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జపాని షాట్ ఫెడరల్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎల్లా దాస్, పాఠశాల కరాటే శిక్షకులు వి. ప్రభాకర్, పిఈటి బి.స్వప్న, బ్లాక్ బెల్ట్ ఇన్‌స్ట్రక్టర్స్, సిహెచ్ నవీన్, సిహెచ్ కావ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వాగుకు అడ్డంగా మట్టి

- గ్రామస్తులు ఆగ్రహం

నవతెలంగాణ-టేక్మాల్



మండల పరిధిలోని బొడుమట్టి పల్లి గ్రామంలో కొందరు అక్రమార్కులు వాగుకి అడ్డంగా మట్టిపోస్తున్నారని టేక్మాల్ తహశీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. 161 రహదారిని ఆనుకోని ఉన్న ఓ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసి అక్రమంగా మట్టి రవాణా చేస్తూ వాగుకు అడ్డంగా మట్టి పోస్తున్నారంటూ గ్రామస్తులంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు టేక్మాల్ తహశీల్దార్ కృష్ణ, ఆర్ఐ శ్రీకాంత్ సర్వేయర్ మహేష్‌లు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. వాగుకు అడ్డంగా మట్టి పోయడం వల్ల ఆ నీరంతా గ్రామంలోకి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పనులను వెంటనే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో గ్రామస్తులు అంజయ్య రాజేశ్వర్ మందిర్ శ్రీనివాస్ శంకర్ గోపాల్ రాములు, కృష్ణ తదితరులు ఉన్నారు.

పురుగుల మందు డబ్బాలతో నిరసన

- ఇథనాల్ పరిశ్రమపై గుగ్గీల్ల,తిమ్మాయిపల్లి గ్రామస్తులు

నవతెలంగాణ-బెజ్జంకి

పోలీసుశాఖ అండతో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ పనులను ప్రారంభించాలని యాజమాన్యం వ్యవహరిస్తోందని.. ప్రభుత్వం సత్వరమే ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ పనుల అనుమతులను రద్దు చేయాలని గుగ్గీల్ల, తిమ్మాయిపల్లి గ్రామస్తులు పురుగుల మందుల డబ్బాలతో నిరసన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామ శివారులో నిర్వహించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ స్థలం వద్ద అనుమతులను రద్దు చేయాలంటూ అయా గ్రామాల గ్రామస్తులు అందోళన వ్యక్తం చేశారు. ఇథనాల్ పరిశ్రమ యాజమాన్యం పోలీసులను మధ్యపెట్టి గ్రామస్తులను బెదిరింపులకు గురిచేస్తుందని ఇథనాల్ పరిశ్రమ అనుమతులను రద్దు చేసే వరకు ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామని గుగ్గీల్ల, తిమ్మాయిపల్లి గ్రామస్తులు హెచ్చరించారు.



పరిశ్రమ నిర్మాణంపై వివేకంగా ఆలోచించాలి

- ఇథనాల్ పరిశ్రమపై అయా గ్రామస్తులకు సీఐ శ్రీనివాస్ అవగాహన
- నిర్మాణ పనులను ధ్వంసం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

నవతెలంగాణ-బెజ్జంకి

ప్రభుత్వం అనుమతులు జారీ చేసిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణంపై గుగ్గీల్ల, తిమ్మాయిపల్లి గ్రామస్తులు వివేకంగా ఆలోచించాలని సీఐ శ్రీనివాస్ సూచించారు. శనివారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలోని పంక్షన్ హాల్ యందు ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను గుగ్గీల్ల, తిమ్మాయిపల్లి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతులున్నాయని నిర్మాణ పనులను అడ్డకోవడం, ఆస్తులను ధ్వంసం చేయడం వంటి ఘటనలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు చేపడుతామని సీఐ హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులను రద్దు చేసుకుని ఉత్తర్వులను తీసుకువస్తే గ్రామస్తులకు పోలీస్ శాఖ ఖచ్చితంగా సహకరిస్తుందని సీఐ భరోసా కల్పించారు. ఎస్ఐ నరేందర్ రెడ్డి, గ్రామస్తులు హజరయ్యారు.



పీవీకి భారతరత్న అవార్డు రావడం పట్ల హర్షం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావుకు భారతరత్న అవార్డు రావడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పివి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వంగర గ్రామానికి చెందిన మన ప్రాంత వాసు బిడ్డను గౌరవించి భారతరత్న ఇచ్చినందుకు ఈ ప్రాంత బిడ్డలుగా మనం ఎంతో సంతోష పడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, పిసిసి సభ్యులు లింగమూర్తి చైర్మన్ బొలిశెట్టి శివయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొల్గూర్‌లో మూఢనమ్మకాలపై కనువిప్పు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

టెక్నాలజీ ప్రపంచంలో మూఢనమ్మకాలను ప్రజలు నమ్మవద్దని గజ్వేల్ సిఐ సైదా అన్నారు. శుక్రవారం రాత్రి కొల్గూర్‌లో మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ పోలీసు కళాబృందంతో ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అని అన్నారు. ప్రజలు మూఢనమ్మకాలు నమ్మవద్దని పేర్కొన్నారు. ఈ టెక్నాలజీ ప్రపంచంలో బాణామతి వాళ్లు చేశారు, వీళ్ళు చేశారంటే నమ్మవద్దన్నారు. ఏదైనా అనారోగ్యంగా ఉంటే ఆసుపత్రిలో చూపించుకోవాలన్నారు. చిన్నచిన్న తగాదాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గంజాయి,మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో చిన్న పిల్లలను ఎత్తుకుపోయే బీహార్ ఇతర రాష్ట్రాలకు చెందిన గ్యాంగులు వచ్చాయని సోషల్ మీడియాలో పుకార్లు, షికార్లు చేస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తులు ఎవరు జిల్లాలో ప్రవేశించలేదని స్పష్టం చేశారు. గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం సంఘవిద్రోహశక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా, బ్యాంకు వివరాలు ఏటీఎం కార్డు, వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దన్నారు. వాట్సప్, ఫోన్‌కు ఎలాంటి మెసేజ్ వచ్చినా ఓపెన్ చేయవద్దని, స్పందించవద్దని తెలిపారు. ప్రభుత్వం పెండింగ్ చాలాన్‌లపై రాయితీ ప్రకటించినందున చాలా కాలంగా పెండింగ్ ఉన్న వాహనదారులు ఈ నెల 15 వరకు ప్రభుత్వము గడవు విధించినందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 15వ తేదీన తర్వాత ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులను గుర్తించి మొత్తం డబ్బులు కట్టించడం జరుగుతుందన్నారు. పోలీస్ కళా బృందం కనువిప్పు అనే కార్యక్రమంతో మూఢనమ్మకాలపై. మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పర్శరాములు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, గ్రామ కారోబర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కూడవెల్లిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-దుబ్బాక

అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని కూడవెల్లి రామలింగేశ్వర దేవాలయంలో జరుగుతున్న మాఘ అమావాస్య జాతరను పురస్కరించుకొని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కూడవెల్లి ఆలయ ఈవో విశ్వనాథ శర్మ అర్చకులు సాంకేత్ శర్మ శేష భట్టాచార్యులు, చైర్మన్ పూజారి చంద్రం, పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, బీఆర్ఎస్ నాయకులు చింతల కృష్ణ, పలువురున్నారు.

వాగ్ధాన భంగంతో ప్రజా పాలన మొదలైంది

- బడ్జెట్‌లో రైతులకు మొండి చేయి.
- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

నవతెలంగాణ-తొగుట

ఎన్నికల్లో కొండంత ఆశలు చూపి అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా మోసం చేసిందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం కేసీఆర్ రైతును రాజు చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల్లో కోత విధించి అన్యాయం చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కావాలంటే రూ. 82000 కోట్లు అవసరం ఉండగా, కేవలం రూ.19746 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. రూ.19746 వేల కోట్లతో, ఉద్యోగుల జీత భత్యాలు, తదితర ఖర్చులకు రూ.3000 కోట్లు ఖర్చ అవుతాయన్నారు. రాష్ట్రం లో 1.50 కోట్ల ఎకరాలకుగాను రైతు భరోసాకు రూ.22500 కోట్లు, రుణ మాఫీకి రూ.40000 వేల కోట్లు, రైతు బీమాకు రూ. 2000 కోట్లు, పంటల బోనస్ కు రూ.15000 కోట్లు, వీటితో పాటు డ్రిప్, ఉద్యాన వన శాఖ, ఫామ్ మెకనైజేషన్‌కు నిధులు అవసర పడుతాయన్నారు. రైతుల హామీలకు తగ్గట్లు నిధులు కేటాయించక పోవడంతో వారికి అన్యాయం చేశారన్నారు. ఇప్పటికే జనవరి నెల పింఛన్ ఎగ్గొ ట్టారని, ఫిబ్రవరి కూడా అందరికి వేయడం లేదన్నా రు. 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీత, భత్యా లు ఇవ్వడం లేదన్నారు. 24 గంటల కరెంటు అమలు చేయాలని కోరారు. గృహలక్ష్మీకి సైతం రూ. 20 వేల కోట్ల నిధులు కావాల్సి ఉండగా కొత్త పెట్టారన్నారు. నిరుద్యోగ భృతికి కొత్త పెట్టి మోసం చేశారన్నారు. రూ. 2 లక్షల ఉద్యోగాలకు సరిపడా బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలు కూడా బుట్ట దాఖలు చేశారన్నారు. 6 గ్యారంటీలలో కూడా సరిపడా నిధులు కేటాయించలేదని విమర్శించారు.



సచివాలయాన్ని ముట్టడించేదాకా పెన్షన్ ఇవ్వరా

నవతెలంగాణ-సిద్దిపేట



సచివాలయాన్ని ముట్టడించేదాకా పెన్షన్ ఇవ్వరా అని దివ్యాంగుల సంఘం నాయకుడు కెమ్మసారం అశోక్ మండిపడ్డాడు. శనివారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి మూడు నెలలు గడిచినా దివ్యాంగుల పట్ల చిన్నచూపే చూస్తున్నారన్నారు. ఎలక్షన్ కోడ్‌లో ఒక నెల పెన్షన్ పెండింగ్‌లో ఉన్నా, జనవరి, ఫిబ్రవరి నెల పింఛన్ ఫిబ్రవరి 10 వరకు కూడా ఇంకా రాలేదన్నారు. కొన్ని జిల్లాలలో వచ్చినా, సిద్దిపేటలో మాత్రం ఇంకా పెన్షన్ రాకపోవడానికి అసలు కారణమేంటని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం పెన్షన్ విడుదల చేయకుంటే వికలాంగులు ఆర్థికంగా ఇబ్బందుల పాలవుతారని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.

ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ ఎంపిక పరీక్ష

నవతెలంగాణ-వర్గల్

జవహర్ నవోదయ విద్యాలయ వర్గల్ సిద్దిపేట జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికై తొమ్మిది, 11వ తరగతిలోని పరిమిత ఖాళీల భర్తీకై నిర్వహించిన ప్రవేశ ఎంపిక పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసిందని విద్యాలయ ప్రిన్సిపాల్ డి.రాజేందర్ తెలిపారు. 11వ తరగతి ప్రవేశ పరీక్షకు మొత్తం 1052 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా అందులో 773 మంది హాజరయ్యారు. 279 మంది గైర్హాజరయ్యారు. హాజరు శాతం 73.47% ఉంది. తొమ్మిదవ తరగతి ప్రవేశ పరీక్షకు మొత్తం 1109 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా అందులో 775 మంది హాజరు కాగా, 334 మంది గైర్హాజరయ్యారు. వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో 11వ తరగతి ప్రవేశపరీక్షకై ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి గజ్వేల్ ఆర్డిఓ బన్సీలాల్ విచ్చేసి పరీక్ష నిర్వహణను పరిశీలించారు. ప్రవేశ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన విద్యాలయ సిబ్బందిని ఈ సందర్భంగా ప్రశంసించారు. సెయింట్ జోసెఫ్ గర్ల్స్ హై స్కూల్, వాసవి నగర్, గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస రెడ్డి విచ్చేసి పరీక్షా నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా గజ్వేల్, ప్రజ్ఞాపూర్‌లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలన్నింటిని నాయబ్ తహశీల్దార్ భాస్కర్, ఎస్ వేణుగోపాల్ వచ్చి పరీక్ష నిర్వహణను నిశితంగా గమనించారు. ఈ జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష విజయవంతంగా పూర్తయినందుకు సహకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస రెడ్డి, డిఈఓ ఆఫీస్ సిబ్బందికి ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

- గజ్వేల్ ఇంచార్జి ముంద్రాతి కృష్ణ



నవతెలంగాణ-గజ్వేల్

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడంతోపాటు ఆయన ఆశించిన సామాజికవర్గాలు అభివృద్ధి చెందేందుకు తమవంతు కృషి చేస్తామని గజ్వేల్ నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జి ముంద్రాత్ కృష్ణ అన్నారు. శనివారం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అధ్యక్షులుగా చంద్ర ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బందెల కర్ణాకర్, గౌరవ అధ్యక్షులు ముంద్రాతి రాజు, కోశాధికారులుగా అశోక్, కృష్ణ, ఉపాధ్యక్షులుగా ప్రశాంత్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మనోజ్, శివ కుమార్, ప్రవీణ్, బాలచంద్రం, ఎడ్ల భూమయ్య, గజ్వేల్ వెంకట కిరణ్, చేర్యాల రామచంద్రం, చేర్యాల కృష్ణ, రవి, వేణుగోపాల్, కుక్కల శ్రీనివాస్, గజ్వేల్ నర్సింలు, మిందె హరిబాబు, ఎడ్ల రవి, దొడ్డి ముఖేష్, సత్తయ్య, శేఖర్, చింటూ, బాలకృష్ణ, దుర్గయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రథమ ద్వితీయ విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాన్ని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత అందజేశారు. శనివారం పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి బహుమతి రూ 8 వేలు, ద్వితీయ బహుమతి రూ. 5000 ల చొప్పున నగదు బహుమతి అందజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు వెళ్తే ఖచ్చితంగా విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత రెడ్డి, ఉపాధ్యాయులు పంజా రాజమల్లు, గోస్కుల రమేష్, శ్రీనివాస్, సుభాష్, శకుంతల, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



మాదిగలకు అన్యాయం జరిగితే సహించేది లేదు

నవతెలంగాణ-చేగుంట

ప్రతి మాదిగకు ఎక్కడ అన్యాయం జరిగిన సహించేది లేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు అన్నారు. చేగుంట మండలంలోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కమిటీ రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షుడిగా కొలుపుల రామస్వామి, ఉపాధ్యక్షులు రాములు ప్రధాన కార్యదర్శి కాజీపూర్ వెంకన్న ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి బక్క సాయి బాబా, వర్కింగ్ ప్రెసిడెంట్ వర్గంటి అశోక్, నూతనంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాసాయిపేట యాదగిరి, మద్దూరు కృష్ణ, ఉషన్న గళ్ళ మురళి, జిల్లా నాయకులు పెంటయ్య, నర్సింలు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.